


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 24-01-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 115 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఎవరో ఏదో చేస్తారని
# ఎదురుచూడొద్దు

- బిజీ జీవితానికి దూరంగా.. ప్రశాంతంగా గడపండి
- మీపై మీకు నమ్మకం పెరుగుతుంది
- ఫేస్‌బుక్ ఇంటర్వ్యూలో మోదీ వెల్లడి



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తాను యువకుడిగా ఉన్నప్పుడు చేసిన పనుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. హ్యూమన్స్ ఆఫ్ బాంబే అనే ఫేస్‌బుక్ పేజీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను గుర్తు తెచ్చుకున్నారు. తాను యువకుడిగా ఉన్నప్పుడు ఏటా దీపావళి సమయంలో ఐదు రోజుల పాటు అడవిలోకి వెళ్లిపోయేవాడినని, ఎవ్వరూ లేని చోటుకు వెళ్లి ప్రశాంతంగా గడిపేవాడినని చెప్పారు. దీనికోసం స్వచ్ఛమైన నీరు ఉన్న చోటును ఎంచుకునేవాడినని, సరిపడా ఆహారం తీసుకెళ్లేవాడినని చెప్పుకొచ్చారు. రేడియో, దినపత్రికలు ఏమీ లేకుండా గడిపేవాడినన్నారు. అది తనను తాను మెరుగుపరుచుకోవడానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. అప్పట్లో టీవీ, ఇంటర్నెట్ లేవని చెప్పారు. బిజీ జీవితాలకు దూరంగా అలా గడపడం చాలా హాయిగా అనిపించేదని చెప్పారు.

రోజువారీ హడావుడి జీవితాలకు విరామం ఇచ్చి.. కొంత సమయం మీతో మీరు గడిపితే అది ఎంతో ఉపయోగపడుతుందని మోదీ యువతకు సలహా ఇచ్చారు. అప్పుడే నిజమైన ప్రపంచంలో జీవించడం మొదలుపెడతారన్నారు. అప్పుడు మీపై మీకు నమ్మకం పెరుగుతుందని, ఇతరులు మీ గురించి ఏం చెప్తున్నారో అర్థం చేసుకోగలుగుతారని సూచించారు. మీకు మీరే ప్రత్యేకమని, ఎవరో ఏదో చేస్తారని ఎదురుచూడొద్దని పేర్కొన్నారు. మోదీ ఈ ఇంటర్వ్యూలో తన బాల్యం గురించి మాట్లాడారు. పదిహేడేళ్ల వయసులో రెండు సంవత్సరాల పాటు హిమాలయాలకు వెళ్లినట్లు తెలిపారు.

హిమాలయాల నుంచి వచ్చిన తర్వాత ఇతరులకు సేవ చేసేందుకు నా జీవితాన్ని ఉపయోగించాలనుకున్నాను. ఆ తరువాయి 2లో..

### కాపు రిజర్వేషన్లపై
# ఏం సాధించారు?

కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు .. ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు

అంతా ఐక్యంగా పనిచేయాలి .. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి: కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా, భాజపా నేతలు కుట్రలు పన్నుతున్నారని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ప్రతిపక్షాల కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. తెదేపా నేతలు, కార్యకర్తలతో ఆయన బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాపు రిజర్వేషన్లపై భాజపా, వైకాపా నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. దిల్లీ వెళ్లి కాపు రిజర్వేషన్ల గురించి అడగలేని అసమర్థులు.. ఇప్పుడు కాపులకు మేలు చేసిన తెదేపాను నిందిస్తున్నారన్నారు. కాపుల రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి దిల్లీ పంపామని.. దానిపై ఏనాడైనా భాజపా, వైకాపా నేతలు మాట్లాడారా అని ప్రశ్నించారు.

కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని నాటి ముఖ్యమంత్రి వైఎస్ మోసం చేశారన్నారు. కాపులకు 5శాతం రిజర్వేషన్లపై భాజపా, వైకాపాకు ఉన్న అభ్యంతరం ఏమిటని చంద్రబాబు నిలదీశారు. తరువాయి 2లో..

### రాజకీయాల్లోకి
# ప్రియాంక అరంగేట్రం

- ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా నియామకం
- కాంగ్రెస్ పార్టీ నేతల హర్షం



లఖ్‌నవూ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ కుమార్తె, ప్రియాంకగాంధీ వాద్రా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది. ఇప్పటి వరకు అడపాదడపా ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్న ఆమె ఇప్పుడు నేరుగా రాజకీయాల్లోకి వచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ తరువాయి 2లో..

# ఏపీలో ఒంటరి పోరే..



విజయవాడ: ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. పొత్తులు లేకుండా 175 స్థానాల్లో పోటీచేస్తున్నట్టు ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి తరువాయి 2లో..

### జగన్‌పై దాడి కేసు...
# ఎన్ఐఏ పిటిషన్‌పై విచారణ

విజయవాడ: విశాఖ ఎయిర్‌పోర్టులో వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై జరిగిన దాడి కేసుపై కోర్టులో విచారణ జరిగింది. విచారణకు సిట్ సహకరించడం లేదంటూ ఎన్ఐఏ వేసిన పిటిషన్‌పై విచారణ న్యాయస్థానం విచారించింది. డాక్యుమెంట్లు ఎన్ఐఏకి ఇవ్వాలంటూ ఈ నెల 19న సిట్‌ను కోర్టు ఆదేశించింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ కోర్టులో సిట్ పిటిషన్ వేసింది. ఎన్ఐఏకి కేసు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో ప్రభుత్వం వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉంది. తరువాయి 2లో..



(ఫైల్ ఫోటో)

### రాష్ట్ర ప్రయోజనాలు,
# ఆంధ్రా అభివృద్ధికోసం జనఘోష రైలుయాత్ర

విశాఖపట్నం: రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరకు ఈ నెల 27న జన ఘోష రైలు యాత్రను ప్రారంభించనున్నట్లు ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆశీల్‌మెట్ట సంపత్ వినాయక గుడి వద్ద తరువాయి 2లో..



### బాక్సైట్ రక్షణపై
# మాటమార్చారు

- జనసేన ప్రజల్లోంచి పుట్టిన పార్టీ
- హామీలు నెరవేర్చకుంటే ఎవరినైనా నిలదీస్తా
- బాక్సైట్ పేరుతో జనాన్ని దోచుకుంటున్నారు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



పాడేరు: బాక్సయిట్ తవ్వకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట మార్చారని, అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లరు, అధికార పార్టీని సమస్యలపై నిలదీయరని జనసేన అధినేత పవన్ ళ్యాణ్ అన్నారు. జనసేన ప్రజల్లో నుంచి పుట్టిన పార్టీ అన్నారు. పాడేరు బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పచ్చటి పర్యావరణాన్ని ధ్వంసం చేస్తుంటే మాట్లాడేవారు లేరని అన్నారు. చంద్రబాబుకు ఆ విషయం ముందే చెప్పా. చంద్రబాబుకు అనుభవం ఉందని గత ఎన్నికల్లో మద్దతిచ్చామని, కానీ ఆయన మళ్లీ పాత పద్ధతిలోనే వెళ్లారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఎన్నికల్లో చెప్పినట్లు చేయకుంటే, ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే తాను నిలదీస్తానని చంద్రబాబుకు 2014 ఎన్నికలకు ముందే చెప్పానని అన్నారు. చెప్పినట్లు చేయకుంటే నిలదీస్తామని, తరువాయి 2లో..

### కాలుష్య నియంత్రణ చట్టాలను
# తప్పనిసరిగా పాటించాలి

మంత్రి సిద్ధా రాఘవరావు




విశాఖపట్నం: కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని రాజీపడకుండా కృషి చేసినపుడే పర్యావరణాన్ని కాపాడకోగలమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖామాత్యులు సిద్ధా రాఘవరావు తెలిపారు. బుధవారం మంత్రి స్థానిక కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఈ విషయంపై పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విశాఖపట్నం స్మార్ట్ సిటీగా కూడా ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. పచ్చదనానికి ప్రాముఖ్యత నిచ్చి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. బుధవారం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు కాబడిన 20 కోట్ల రూపాయల విలువగల ఆధునిక క్షేత్రీయ ప్రయోగశాలను సమకూర్చుకున్నామన్నారు.

ముఖ్యమంత్రి కృషి వల్ల రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో ఇంకా పెరుగుతాయని, కాలుష్యం పెరిగి పలు రకాల సమస్యలు వస్తాయని, అటువంటి సమస్యలు రాకుండా ఈ రోజు ప్రపంచ బ్యాంకు సహకారంతో ఆధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేసుకున్నామని తరువాయి 2లో..



# ఎమ్మెల్యే పీలా అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసిన సీతారాం

## ప్రధాని, రాష్ట్రపతి దృష్టికి టి.వెంకుపాలెం సమస్య



అనకాపల్లి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ నాలుగున్నరేళ్ల పరిపాలనలో చేసిన అక్రమాలపై విచారణ జరిపి, ఆయన దోచుకున్న ప్రజా ధనాన్ని తిరిగి వెనక్కి తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సీబీఐను కోరారు. టి. వెంకుపాలెం రైతులకు న్యాయం చేయాలనే డిమాండ్ తో ఢిల్లీలో మూడు రోజుల పాటు దీక్ష చేసిన ఆయనను అరెస్టు చేసి ఢిల్లీ పోలీసులు దీక్షలు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. అయితే సీతారాం మాత్రం ఎంత మాత్రం వెనకడుగు వేయకుండా కార్యాచరణను మరింత ఉధృతం చేశారు. దీనిలో భాగంగానే ఆయన బుధవారం ఢిల్లీ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దానికి తనవంతు సూత్ర ప్రాయమైన ఆధారాలు అందజేసిన ఆయన వీలైనంత త్వరగా దర్యాప్తు చేయాలని అధికారులను కోరారు. దీనికి ముందు ప్రధాని, రాష్ట్రపతికి వారి వారి కార్యాలయాల్లో వినతిపత్రాలు అంద జేశారు. ఈ సందర్భంగా సీతారాం టి. వెంకుపాలెం రైతుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పీలా కలిసి రైతులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. దాంతో పాటుగా ఎమ్మెల్యే పీలా గోవిందు అక్రమాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గానికి ఎన్ని వందల కోట్లు నిధులు కేటాయించారో, వాటిలో ఎన్ని వందల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయో అర్థం కావడం లేదన్నారు. ఎమ్మెల్యే పీలా భారీ స్థాయిలో అవినీతికి పాల్పడినట్లు తమకు అనుమానం ఉందన్నారు. టి. వెంకుపాలెం రైతులకు అందాల్సిన పరిహారం కాజేయాలనుకోవడమే దీనికి ఉదాహరణగా చెప్పారు. ఇకపోతే ఎమ్మెల్యే పీలా అన్యాయాలపై ఫిర్యాదు చేయడానికి సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ అపాయింట్మెంట్ కోరగా గణతంత్ర దినోత్సవం కారణంగా కుదరలేదన్నారు. మరో వారం రోజుల్లో విజిలెన్స్ కు కూడా ఫిర్యాదు చేస్తామని సీతారాం తెలిపారు.

# 12 వార్డులో రావాలి జగన్ - కావాలి జగన్



విశాఖపట్నం : 12వవార్డు రామకృష్ణ నగర్, సంకువాని పాలెంలో వార్డు అధ్యక్షులు ముత్యం సూర్యారావు ఆధ్వర్యంలో బుధవారం 103,104,105, పోలింగ్ బూత్ లలో రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు 12 వ వార్డు అధ్యక్షులు ముత్యం, సూర్యారావు, జి.ఉగాది, షేఖ్, భాభ్ జాన్, నవాబ్, కనకరాజు, సింహాచలం, రాంబాబు, సురేష్, కిరణ్ రాజు, తుళ్ళి చంద్రశేఖర్, ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను,పి.మధు లత నాయుడు,బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాస్, కట్టుమూరి సతీష్, కె.పి.రత్నాకర్, పి.సునీత, సాడి.పద్మా రెడ్డి, నంభాళ్ల.ఈశ్వర రావు, వై.సిద్దార్థ రాజు,బి. గంగా మహేష్,షేఖ్. బాబ్జీ,రామలక్ష్మి, కె.చిన్నా, బి.గోవింద్, ఎల్.గణపతి, యస్.ఎ.స్వామి, బి.ఈశ్వరరెడ్డి,జి.కృప, వి.శివ పాల్గొన్నారు.

# ఎస్పీపై అభినందన వెల్లువ



విజయనగరం : జిల్లా ఎస్పీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన జి. పాలరాజు గారిని జిల్లా వయోశ్రేష్టుల సంక్షేమ సంఘం జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించింది. కె.పి. ఈశ్వర్ గారి ఆధ్వర్యంలోని వయోశ్రేష్టుల సంఘం జిల్లా పోలీసు కార్యాలయంలో జి. పాలరాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీగా వయోశ్రేష్టులసంక్షేమానికి పోలీసుశాఖలో పనిచేయుచూ జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వంకలిగి ఇటీవల జి. పాలరాజుగారు విశేషంగా కృషి చేసారని, ప్రతీ పోలీసు స్టేషనులో వృద్ధమిత్ర సమన్వయ కర్తలను నియమించి, వృద్ధుల సమస్యలను పరిష్కరించుటలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చారన్నారు. ఉద్యోగోతన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన సందర్భంగా జి. పాలరాజును శాలువలు, పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు హరి జవహర్‌లాల్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.పి. ఈశ్వర్, కార్యదర్శి గిడుతూరి పైడితల్లి, ఉపాధ్యక్షులు సిహెచ్.త్రినాధరావు, బి.జె. రావు, దార భాస్కర్, ఎం.జె. కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఫించన్లు మంజూరైన వారికి

# ప్రొసీడింగ్ లెటర్లు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి డివిజన్ లో కొత్తగా ఫించన్లు మంజూరైన వారికి ప్రొసీడింగ్ లెటర్లను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరి, దివ్యాంగులు, వృధ్ధాప్య,వింతతు ఫించన్లు మొత్తం 132 మంజూరైనట్లు చెప్పారు. వీరందరికీ జనవరి ఒకటి 2019 నుంచి వర్తించనున్నట్లు తెలిపారు. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారాని అందుకే మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు గతంలో 200 ఫెన్షన్ ఉన్నప్పుడు దానని రూ 1000 చేసారని, జనవరి నుంచి రూ. 2000 చేసినట్లు తెలిపారు. భీమిలి నియోజకవర్గంను అభివృద్ధి పరచడానికి మంత్రి గంటాశ్రీనివాసరావు చాలా కృషి చేస్తున్నారనీ అన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలనీ ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పలనాయుడు,మట్టాదాసు,ఊళ్ళ దుర్గారావు, గూడపురాజు, సంకురుబోతు జోగారావు, జి.పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై యూనిసఫ్ వర్క్‌షాప్




విజయనగరం: మరుగుదొడ్లు , పారిశుద్ధాన్ని పెంపొందిచేందుకు నిర్మించుకున్న వివిధ కట్టడాలను వినియోగించుకుని పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేవిధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ హరిజవహర్‌లాల్ కోరారు. బుధవారం స్థానిక కణపాకలో యూత్ హాస్టల్‌లో యునిసఫ్ సహకారంతో ఓడిఎఫ్ ప్లస్‌పై నిర్వహించిన రెండురోజుల వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. గ్రామాల్లో వ్యఇక్తగత మరుగుదొడ్లు నిర్మించుకున్నా వాటిని వినియోగించటం లేదని ఈ మేరకు వారిని చైతన్యపర్చాలని కోరారు. ఈ వర్క్‌షాపులో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ రమణమూర్తి, హైదరాబాద్ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ నుంచి రామ్మోహన్, యూనిసఫ్ ప్రతినిధి సాయితి, యూనిసఫ్ బృందం లీడర్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు

విజయనగరం: మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 28, 29 తేదీల్లో శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కేటగిరి-1లో 10వ తరగతిలోపు విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయని అలాగే సీనియర్స్ విభాగం (ఇంటర్..డిగ్రీ) వారికి కూడా విడివిడిగా ప్రథమ. ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచినవారు విజయనగరం (08922-223751)కు సంప్రదించాలని తెలిపారు.

# ఓటుహక్కు వినియోగంలో ప్రలోభాలకు లొంగవద్దు

విజయనగరం: ప్రలోభావాలకు లొంగకుడా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరిజవహర్ లాల్ కోరారు. 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక కోట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 2కె రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన కల్గించాలని కోరారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియగా సాగుతుందని తెలిపారు.

# విలువలతో కూడిన విద్య స్టూడెంట్ పోలీసు క్యాడెట్

## జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్




విజయనగరం : జిల్లాలో చేపట్టిన స్టూడెంట్ పోలీసు క్యాడెట్ సమీక్షా సమావేశం ఆర్మ్‌డ్ రిజర్వు సమావేశ మందిరంలో బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రాబోయే తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకుగాను ప్రభుత్వం స్టూడెంట్ పోలీసు క్యాడెట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత జిల్లా ఎస్పీ పాలరాజుకు దక్కిందన్నారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించినట్లయితే రాబోయే కొన్ని సంవత్సరాల్లో క్రమశిక్షణ కలిగిన పౌరులుగాను, బాధ్యత కలిగిన అధికారులుగా విద్యార్థులను మార్చవచ్చునన్నారు.అందుకు, ప్రతీ ఉపాధ్యాయుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారంలో ఎస్.పి.సి. కార్యక్రమాన్ని జిల్లాలోఅమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొదటి విడత 10 పాఠశాలలను ఎంపిక చెయ్యగా, వాటికి అదనంగా మరో 31 పాఠశాలలను ఎంపిక చేసామన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేసే క్రమంలో ప్రతీ విద్యార్థితోను పోలీసు అధికారులు కలిసి మాట్లాడి, వారిలో స్ఫూర్తి కలిగిస్తున్నారన్నారు. ఎంపిక చేసిన పాఠశాలలకు రూ॥ 50 వేలు ఖర్చుతో బోధనా పరికరాలు, కంప్యూటర్లు, బోర్డులు అందించడంతోపాటు, విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకుగాను విజ్ఞాన యాత్రలకు తీసుకొని వెళతామన్నారు. అంతేకాకుండా, ఈ ఎస్.పి. సి.ని రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలను భాగస్వాములను చేయాలని భావిస్తున్నట్లుగా తెలిపారు. ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి లక్ష్మీశా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పోలీసుశాఖ చేపట్టిన కమ్యూనిటీ పోలీసింగు కారణంగా విద్యార్థుల్లో పోలీసుశాఖ పట్ల మక్కువ పెరిగిందన్నారు.తాను పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో మమేకమైనపుడు చాలా మంది విద్యార్థులు భవిష్యత్తులో పోలీసులు అవుతున్నామని తెలుపుతున్నారన్నారు. ఈ ఘనత జిల్లా ఎస్పీ పాలరాజుకు చెందుతుందన్నారు.అనంతరం, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి లక్ష్మీశా, జిల్లా విద్యాశాఖాధికారి జి. నాగమణి శాలువలతోను, గజమాలలతోను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఒఎస్‌డి జె. రామ్మోహనరావు, డిఈఒ జి. నాగమణి, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి,స్పెషల్ బ్రాంచ్ సిఐలు జి. రామకృష్ణ, వై.వి. శేషు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఎవరో ఏదో చేస్తారని ఎదురుచూడొద్దు

తర్వాత అహ్మదాబాద్ వెళ్లాను. పెద్ద నగరంలో జీవించడం అప్పుడే తొలిసారి. అక్కడ అప్పుడప్పుడూ మా అంకుల్‌కు క్యాంటీన్‌లో సాయం చేసేవాడిని. అదే సమయంలో ఆర్ఎస్ఎస్‌లో పూర్తిస్థాయి ప్రచారక్‌గా మారాను. అప్పుడే ప్రజల జీవితాల గురించి తెలుసుకోవడం ఆరంభించాను. ఇతరులతో కలిసి ఆర్ఎస్ఎస్ కార్యాలయం శుభ్రం చేసేవాడిని, టీ, ఆహారం తయారు చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి అన్ని పనులు చేసేవాడిని. హడావుడి జీవితంలో పడిపోయి హిమాలయాలకు వెళ్లినప్పుడు కలిగిన ప్రశాంతతను కోల్పోకూడదని భావించాను, అందుకే ఎవ్వరికీ తెలియకుండా 5 రోజులు అడవికి వెళ్లి వచ్చేవాడిని. ఎవరిని కలవడానికి వెళ్తున్నావు అని కొందరు అడిగేవారు.. నన్ను నేను కలిసేందుకు వెళ్తున్నాను అని చెప్పేవాడిని అని మోదీ వెల్లడించారు.

## కాపు రిజర్వేషన్లపై ఏం సాధించారు?

అవినీతిని 85 శాతం నియంత్రించామంటూ ప్రధాని మోదీ పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. దావోస్‌లో రఘురామ్ రాజన్ వ్యాఖ్యలు మోదీ పాలనలోని డొల్లతనాన్ని బయట పెట్టాయన్నారు. భాజపా పాలనలో సంస్కరణలు పడకేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. విపక్షాల కోల్‌కతా ర్యాలీ ప్రకంపనల నుంచి భాజపా తేరుకోలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. . డెలాయిట్, విప్రో, ఎజైల్ గవర్నెన్స్, స్విస్ రే సంస్థలు ముందుకు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తలు నిరంతరం పార్టీ కోసం పరితపిస్తారని.. 36 ఏళ్లుగా పార్టీ జెండా భుజాన మోస్తున్నారని కొనియాడారు. అంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## రాజకీయాల్లోకి ప్రియాంక అరంగేట్రం

తూర్పు భాగానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ఆమె నియమితులయ్యారు. యూపీ పశ్చిమ్ భాగానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా జ్యోతిరాదిత్య సింధియాను నియమించారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ(ఆర్గనైజేషన్)గా కేసీ వేణుగోపాల్ నియమిస్తున్నట్లు అధిష్ఠానం ప్రకటించింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రియాంక గాంధీ తన బాధ్యతలను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. తన సోదరి ప్రియాంక చాలా సమర్థురాలని, తనతో కలిసి పని చేస్తారని చెప్పారు. ఇది తనకు చాలా సంతోషకరమని చెప్పారు. జ్యోతిరాదిత్య సింధియా కూడా చాలా సమర్థుడని చెప్పారు. ప్రియాంక, జ్యోతిరాదిత్యలకు తాను ఓ కార్యక్రమాన్ని అప్పగించానన్నారు.

మాయావతి, అఖిలేశ్‌లను తాను గౌరవిస్తానన్నారు. తమ ముగ్గురి లక్ష్యం ఒకటేనని, అది బీజేపీని ఓడించడమేనని చెప్పారు. మాయావతి, అఖిలేశ్‌లతో తమకు వైరం ఏదీ లేదన్నారు. తమ మధ్య భావసారూప్యత ఉందన్నారు. వారికి సహకరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్‌ను సర్వనాశనం చేసిందన్నారు. తాము రాష్ట్రాన్ని బాగు చేస్తామన్నారు. యువత కంటున్న కలలను సాకారం చేస్తామన్నారు.

## జగన్‌పై దాడి కేసు...

డాక్యుమెంట్లు ఇవ్వలేమని సిట్ కోర్టుకు తెలిపింది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న వ్యవహారమని, హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, కింది కోర్టుకు అర్హత లేదని సిట్ తెలిపింది. జగన్‌పై కోడికత్తితో దాడి చేసిన కేసులో ఎన్ఐఏ చేస్తున్న దర్యాప్తునకు సంబంధించి కౌంటర్‌ను దాఖలు చేయాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసును కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించడాన్ని సవాలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై స్టే ఇవ్వడానికి కోర్టు నిరాకరించింది. ఈనెల 30లోగా దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో ఒంటరి పోరే..

ప్రకటించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలంటే హస్తం గుర్తుకే ఓటెయ్యాలన్నారు. వేరే ఎవరికి ఓటు వేసినా.. నష్టమని.. వేరేవాళ్లకు ఓట్లు వేస్తే... వారికి మాత్రమే ప్రయోజనమన్నారు. ఇది ఏఐసీసీ తీసుకున్న నిర్ణయమని.. ఏపీ ఇంఛార్జి ఉమెన్ చాందీ ద్వారా తమకు తెలియజేశారని రఘువీరా తెలిపారు. టీడీపీతో అవగాహన జాతీయ రాజకీయాలకు మాత్రమే పరిమితమని తెలిపారు. ఈ నెల 31న అన్ని నియోజకవర్గాల నాయకులతో సమావేశం నిర్వహించి.. భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి ఒకటి నుంచి ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తుకు ముడిపడి ఉన్న అంశం ఇది అని తెలిపారు.

ప్రియాంక గాంధీని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల రఘువీరా హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న శుభవార్త అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

**ఏపీలో ఒంటరిగానే పోటీ చేస్తాం ఏపీ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఊమెన్‌చాందీ**

కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో పొత్తులపై సుదీర్ఘ చర్చలు జరిపినట్లు సమాచారం. టీడీపీతో అవగాహన జాతీయ రాజకీయాలకే పరిమితం కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రస్థాయిలో పొత్తులు ఉండవని హైకమాండ్ నుంచి సంకేతాలు వచ్చాయని నేతలు చెబుతున్నారు. పొత్తులు లేకుండానే 175 స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక హోదా, విభజన హామీలపై ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రకటనతో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ పెరిగిందని నేతలు భావిస్తున్నారు. ఏపీలో ఒంటరిగానే పోటీ చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందని నేతలు చెబుతున్నారు.

సమావేశం అనంతరం ఏపీ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఊమెన్‌చాందీ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తామని, ఏఐసీసీ ఆదేశాల మేరకు ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. ఎన్నికల కమిటీలపై ఈవారంలోనే నివేదిక పంపుతామని, ఎన్నికల వ్యూహంపై ఈనెల 31న మరోసారి చర్చిస్తామని ఊమెన్‌చాందీ తెలిపారు. ఫిబ్రవరిలో 13 జిల్లాల్లో బస్సుయాత్ర నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని, బస్సుయాత్రపై ఈనెల 31న భేటీలో చర్చిస్తామని ఊమెన్‌చాందీ చెప్పారు.

## బాక్సైట్ రక్షణపై మాటమార్చారు

ఎదురుతిరుగుతామని చెప్పానని అన్నారు. ఎన్నికలకు ముందు ఇక్కడకు వచ్చి బాక్సైట్ తవ్వకాలు అడ్డుకుంటామని చెప్పారని, ఆ తర్వాత మాట మార్చారన్నారు. దీనిని తాము వ్యతిరేకించామన్నారు.

వైసీపీ సభకు వెళ్లదు. దీనిపై నిలదీయాల్సిన వైసీపీ అసెంబ్లీకి వెళ్లదని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ఇక్కడి తవ్వకాల్లో వాళ్లకు కూడా భాగం ఉందని ఆరోపించారు. రక్షించేవారే దోపిడీ చేస్తే ఎలా అన్నారు. ఇక్కడి అక్రమ మైనింగ్ వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఓ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే బలయ్యారని, వారి మరణానికి చంద్రబాబు బాధ్యత వహించాలన్నారు. జనసేన బాక్సైట్ తవ్వకాలకు, పర్యావరణ ధ్వంసానికి వ్యతిరేకమన్నారు. జనసేన యువ నాయకత్వం కోరుకుంటోందన్నారు.

కన్నీరు పెట్టించే సమస్యలు

బాక్సైట్ మైనింగ్ గురించి జగన్ నోరు ఎందుకు ఇప్పడం లేదని పవన్ ప్రశ్నించారు. చంద్రబాబు, టీడీపీ నాయకులు మైనింగ్ చేసి దోచుకోవడానికే వచ్చారని విమర్శించారు. జనసేన బాధితులకు అండగా ఉంటుందన్నారు. ఒక్క ఎమ్మెల్యే లేకుండా, పదవి లేకుండా ప్రజల కోసం పోరాడుతున్నామని, ఇంకా పోరాడుతామని చెప్పారు. సొంతగా పెట్టిన పార్టీ, ప్రజల నుంచి పుట్టిన పార్టీ జనసేన అన్నారు. చంద్రబాబు, జగన్‌లవి సొంత పార్టీలు కాదన్నారు. తనకు కొంచెం జ్వరంగా ఉండటం వల్ల గట్టిగా మాట్లాడలేక పోతున్నానని, క్షమించాలని సభికులను ఉద్దేశించి చెప్పారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో కన్నీరు పెట్టే సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. తాను విమానాశ్రయం నుంచి వస్తుండగా ఓ పెద్దావిడ తనను ఆపి మాకు నెలకు రూ.2000వేలు వద్దని, మా పిల్లలకు ఉద్యోగాలు కావాలని అడిగిందని చెప్పారు.

## కాలుష్య నియంత్రణ చట్టాలను తప్పనిసరిగా పాటించాలి

తెలిపారు. భారత దేశంలో ఇటువంటివి మూడు ఉండగా అందులో ఏపీలో ఒకటి ఏర్పాటు అయిందన్నారు. గతంలో కాలుష్యాన్ని పరీక్షించాలంటే నమూనాలను బయటకు పంపి రిపోర్టులు వచ్చాక తగు చర్యలు చేపట్టే వాళ్లం. ఇపుడు ఆ సమస్యలేకుండా మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. వీటిలో వాటర్ టెస్టింగ్ ల్యాబ్ (15 కోట్లు) రెండు మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌లు 2.5 కోట్లు విలువగలవి ఉన్నాయని తెలిపారు. వీటిని పంపి సత్వరమే పరీక్షలు చేయించుకోవచ్చునన్నారు. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలు 9 ఉన్నాయని, మిగతా నాలుగు జిల్లాలైన శ్రీకాకుళం, అనంతపూరు, ఒంగోలు, కడపలలో కూడా కార్యాలయాలకు అనుమతులిచ్చారని, త్వరలోనే ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. అదేకాక ఎక్కడికక్కడ 50 కోట్ల విలువ గల పనులు నిర్వహించుకుంటున్నామన్నారు. పరిశ్రమల స్థాపన - అనుమతులకు కాలయాపన లేకుండా ఉంటుందన్నారు. తదుపరి మంత్రి వాటర్ టెస్టింగ్ ల్యాబ్, మరియు మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌లను ప్రారంభించారు. కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ వివేక్ యాదవ్, చైర్మన్ ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిఎస్ఎస్ ప్రసాద్, అటవీ శాఖ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు పాండే, చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రామచందర్, జోనల్ అధికారి ఎన్‌వి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలు, ఆంధ్రా అభివృద్ధికోసం జనఘోష రైలుయాత్ర

ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం పెద్ద సంఖ్యలో అభిమానులు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ నెల 27న ఆదివారం విశాఖపట్నం ఉదయం ఏపీ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ యాత్ర బయలు దేరుతుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక రైల్వే ప్యాకేజీతో పాటు రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రకు అన్ని పార్టీల నేతలు, ప్రజా సంఘాలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జెడ్‌పిటిసి టి. సత్యం, రైల్వే యూనియన్ నాయకులు సిహెచ్. గాంధీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధంగా పార్కు

- ధర్మసాగరంలో సుందరంగా కొలువుదీరిన పార్కు
- త్వరలో జాతికి అంకితం!
- నీలం పేటలో ప్రారంభానికి సిద్ధంగా పంచాయతీ కార్యాలయం



నర్సీపట్నం: ధర్మసాగరం గ్రామంలో మరింత ఆహ్లాదకర వాతావరణం కొరకు పార్కును తీర్చిదిద్దుతున్నామని సీనియర్ టిడిపి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ కన్వీనర్ అప్పలనాయుడు అన్నారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ ముందుకు వచ్చి, మంచి వాతావరణం సమకూర్చేందుకు వీలుగా బుద్దుని విగ్రహంపై ఫౌంటెన్, గార్డెన్ , లైట్లు, బల్లలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిధులకు తోడు మరి కొన్ని నిధులను వెచ్చించి మరింత సుందరీకరణంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. దీనిని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

నీలం పేటలో జన్మభూమి కమిటీ నాయకులు బోళెం వెంకునాయుడు మాట్లాడుతూ అతి త్వరలో పంచాయతీ కార్యాలయం ప్రారంభిస్తామన్నారు. మంత్రి అయ్యన్న పాత్రుడు సమయాభావానికై ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు కొదవ లేదన్నారు.

# విజ్ఞానవంతులను చేయడంలో గ్రంథాలయాలదే కీలకపాత్ర

## పంచాయతీరాజ్ శాఖ ఇఇ పి.కృష్ణారెడ్డి



అనకాపల్లి : విజ్ఞానవంతులను చేయడంలో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిదని పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇఇ) పి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ప్రసార మాధ్యమాలు వెల్లువెత్తుతున్న ఆధునిక కాలంలో గ్రంథాలయాల పాత్రను పునర్ నిర్వచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం రాక మునుపే గ్రంథాలయ వ్యవస్థాపకులు భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం శ్రీ గౌరీ గ్రంథాలయాన్న స్థాపించడం అభినందనీయమన్నారు. వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా పాఠకుల మనోగతం, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయంలో ఉచిత అంతర్జాలయం, వైఫై సదుపాయాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు గురించి పాఠకులకు అవగాహన కల్పించడం ద్వారా వారిలో సామాజిక దృక్పథాన్ని పెంపొందించాలన్నారు.

చదివిన విషయం మీద సమీక్షలు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అసలైన శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు.

ఈయన వెంట పంచాయతీరాజ్ శాఖ డివిజన్ ఇంజినీర్లు డి.రమేష్‌బాబు, టి.రమణ, గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయ కొణతాల సుబ్రహ్మణ్యం హాలు నిర్మాణ కమిటీ కన్వీనర్ కాండ్రేగుల జగ్గారావు, సభ్యుడు కర్రి హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛభారత్ పేరుతో తోపుడుబళ్ళు కార్మికుల తొలగింపు అన్యాయం

చినవాల్తేరులో కార్మికులపై దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.. సిఐటియు డిమాండ్



విశాఖపట్నం: జోన్ 2 పరిధిలో స్మార్ట్‌సిటీ, స్వచ్ఛభారత్ పేరుతో తోపుడుబళ్ళు, చిల్లరవ్యాపారస్తులను తొలగించడం అన్యాయమని సిటు నాయకులు విమర్శించారు. జివిఎంసి జోన్ 2 పరిధి చినవాల్తేరు, ఈనాడు, ఇసుకతోట, ఎంవిపి, మద్దిలపాలెం ప్రాంతాలలో గత 10ఏళ్ళ నుండి తోపుడుబళ్లపై టిఫిన్, న్యూడిల్స్, పానీపూరి, ఫ్రూట్స్ వంటివి అమ్ముకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వారి కడుపుకొట్టడం విచారకరమన్నారు. చినవాల్తేరు కొటక్ స్కూలు ఆవరణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగని ప్రదేశంలో వ్యాపారం చేసుకుంటున్న నలుగురు కార్మికులను ఈ నెల 14న జివిఎంసి ఉద్యోగులైన జయరాజ్, ప్రసన్న వెళ్ళి లంచం అడిగితే ఇవ్వలేదని కార్మికుల సరుకులను రోడ్డుపాలు చేసారు. గ్యాస్‌బండలు, ఇతర వస్తువులను పట్టుకొని వెళ్ళిపోయారు. ఈ విషయంలో జోనల్ కమీషనర్, ప్రధాన కమీషనర్ల ఇద్దరూ ఒకరిపై ఒకరు దాటవేస్తూ కార్మికుల ఉపాధిని పోగొట్టే వైఖరిని ప్రదర్శించారు. తోపుడుబళ్ళు, చిల్లరవ్యాపారస్తులు ఎక్కడైతే వ్యాపారం చేసుకుంటారో అక్కడే వారికి ఉపాధి రక్షణ కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారు. పైగా స్థానిక ఎమ్మెల్యేల అనుచరులకు రక్షణ కల్పిస్తూ ఏకపక్షంగా అధికారులు వ్యవహరించడం దుర్మార్గం. కార్మికుల ఉపాధిని పోగొట్టే విధానాలు అవలంభిస్తున్న కమీషనర్, జోనల్ కమీషనర్ వైఖరికి నిరసనగా 24-1-19న గురువారం నాడు జివిఎంసి మెయిన్ ఆఫీస్‌వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ప్రైవేట్ విద్యాలయాల మనుగడను కాపాడాలని వినతి

## ఎమ్మెల్సీ పప్పులకు వినతి పత్రం ఇచ్చిన కోర్ కమిటీ



యలమంచిలి : యలమంచిలి నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టి తమ మనుగడను కాపాడాలని పాఠశాలల కోర్ కమిటీ ఎమ్మెల్సీ పప్పల చలపతి రావుకు వినతి పత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యుత్ చార్జీలు అవ్వడంతో వెంకటగిరి 2 నుండి 7 మార్చాలని, అలాగే సెక్షన్కు ప్రభుత్వం 60 నుండి 40కి తగ్గించే యోచనలో ఉందని, సెక్షన్‌కి అరవై మంది కొనసాగించే విధంగా ఉండాలని, పదో తరగతి పరీక్షా కేంద్రల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాల మనుగడ కాపడం వల్ల, నిరుద్యోగుల ఉపాధి కాపాడినట్లు అవుతుందని కోర్ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీలో ఉన్న గౌరీ పబ్లిక్ స్కూల్, సెయింట్ జూడ్ స్కూల్, అలివేలు మంగ స్కూల్, విజ్ఞాన భారతి స్కూల్, మదర్ సాయి స్కూల్, యాజమాన్యాల బి.వి. ప్రసాద్, బిషిర్, రీడ్ రిక్కీ, దొడి శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడి గౌరవానికి మార్కు ఎన్టీఆర్

- టీడీపీ సంక్షేమ పథకాలు ఎనలేనివి
- పరదేశిపాలెంలో తారకరాముడి విగ్రహావిష్కరణ
- మంత్రి గంటా శ్రీనివాసరావు



మధురవాడ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం బుధవారం పరదేశిపాలెం కూడలిలో జరిగింది .బోయి వెంకటరమణ దంపతులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గంటా విగ్రహావిష్కరణ చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేతగ అభివర్ణించారు ,రాష్ట్ర ఉన్నతకి ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని అలాగే బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అమలుపరచిన పథకాలు ఎనలేనివన్నారు. ఎన్టీఆర్ ని ఆదర్శంగా తీసుకొని రానున్న ఎన్నికలలో పార్టీని గెలిపించే విధంగా అందరూ కృషి చెయ్యాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు అధక్ష్యుడు సోంబాబు , దాసరి శ్రీను ,పాతిన ప్రసాద్ , పిళ్ళా వెంకటరావు, నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు .

# మీ సమస్యలు తీరుస్తా ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి చూడండి

- గడపగడపకూ నవరత్నాలపై అవగాహన
- వైకాపా సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ



విశాఖపట్నంః గురువారం ఆరిలోవ జైభీంనగర్ ప్రాంతంలో గడప గడపకూ నవరత్నాలు ప్రచార కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉదయం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో స్థానిక ప్రజలను స్వయంగా కలసుకుంటూ, నవరత్నాలు కరపత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. చాలా వరకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందలేదని, కేవలం స్థానిక సమస్యలపై ఎటువంటి దృష్టి పెట్టని ఎమ్మెల్యేపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

తనవంతు ప్రయత్నం సమస్యలపై పోరాటం చేస్తానని ఒక అవకాశం ఎమ్మెల్యేగా ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో స్థానిక బూత్ అధ్యక్షుడు రాధ మరియు వరలక్ష్మితో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డులలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : నగరంలోని అన్ని వార్డులలొ పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా రెండవజోన్ 13వ వార్డు, 15వ వార్డులలో బుధవారం పర్యటించి పలు సూచనలు చేశారు. సిటీ ప్రొఫైల్‌ననుసరించి మైక్రో పాకెట్స్ ప్రకారం పారిశుధ్యం నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేయాలని పేర్కోన్నారు. ఆర్ అమడ్ బి క్వార్టర్స్ ను ఆనుకోని ఉన్న ఖాళీ స్థలాన్ని పిల్లల పార్కుగా రూపొందించాలని సూచించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ, మేన్ హొూల్స్ తెరచి కాలువలులో మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ మార్జిన్లు, డ్రెయిన్లు మరింత పరిశుభ్రం చేయాలని కోరారు. శ్రీనగర్ గెడ్డను శుభ్రపరచాలని ఆదేశించారు. చెత్త కాగితాలు, ట్రీ వేస్ట్‌లు రోడ్లపై లేకుండా చూడాలని పేర్కోన్నారు. రాజెంద్రనగర్, శ్రీనగర్ ప్రాంతాలలో పర్యటించారు. ప్రజలు, వ్యాపారులు పరిశుభ్రతకు దోహదపడి నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని కోరారు. తోలుత ర్యాగ్ పిక్కర్స్ చెత్త సేకరణ పరిశుభ్రతలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అడిగి తెలుసుకోన్నారు. 13వ వార్డులో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యం లతో మాట్లాడి వివరాలు తెలుసుకోన్నారు. జోన్ల వారీగా పారిశుధ్య నిర్వహణ పై జోనల్ కమిషనర్లతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## డెత్ బెనిఫిట్స్ మంజూరుకు సీఎంకు కృతజ్ఞతలు



విశాఖపట్నంః న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలలో ఒకటైన న్యాయవాదుల కుటుంబ సభ్యులకు న్యాయవాది మరణిస్తే వారికి ఏపీ బార్ కౌన్సిల్ సమకూర్చే డెత్ బెనిఫిట్స్‌ను కుటుంబానికి రూ. 4 లక్షలకు సమానంగా రాష్ట్ర న్యాయవాదుల చిరకాల కోరికను మన్నించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మరొక రూ. 4 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ జారీ చేసిన సదరు మొత్తం బాధిత కుటుంబాలకు రూ. 8 లక్షలు అందించనున్నారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సీఎం చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.

సదరు ఇతర సంక్షేమ కార్యక్రమముగా ఉన్న న్యాయవాదలకు హెల్త్ కార్డులు జూనియర్ న్యాయవాదులకు నెలవారీ భత్యము తొందరలోనే గ్రాంటు చేస్తారని ప్రభుత్వం తెలియజేసినందుకుగాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బార్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో న్యాయవాదులు మరియు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌వి రమణ, ఎస్. సతీష్ కుమార్, లొడగల కృష్ణ, కె.వి. స్వామి, ఎస్సీ, ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎస్ఎస్ వాసు, కర్రి పార్థసారథి, వేణు సుబ్రహ్మణ్యం, పి. ఉమాశంకర్, విశ్వనాధం, ఎ. రాజశేఖర్, కె. అప్పలనాయుడు, గవర్నమెంటు ప్లీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు జిల్లా లీగల్ సెల్ కార్యవర్గం సభ్యులు ఉన్నారు.

# చిట్టివలస జూట్ మిల్లు సమస్యపై కార్మికశాఖా మంత్రితో చర్చలు




విశాఖపట్నం : చిట్టివలస జూట్ మిల్లు సమస్యపై అమరావతిలో కార్మికశాఖా మంత్రి పితాని సత్యనారాయణ క్యాంపు కార్యాలంలో మంత్రి గంటా శ్రీనివాసరావు, జాయింట్ లేబర్ కమీషనర్ సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 5 యూనియన్ల నాయకులు హాజరయ్యారు. సిఐటియు తరపున ప్రతినిధులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, యూనియన్ నాయకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, రవ్వ నర్సింగరావు, అప్పలనాయుడు, సూరిబాబులు పాల్గొన్నారు.చిట్టివలస జూట్‌మిల్లు మూసివేసి 10 సంవత్సరాలు అయింది. అయినా యాజమాన్యం మిల్లును తెరవడానికి నిరాకరిస్తున్నారని 10 సంవత్సరాలు కంపెనీ మూసివేసిన కాలానికి మూడు నెలల జీతం నష్టపరిహారం వాయిదాల్లో ఇచ్చి ఫైనల్ సెటిల్‌మెంట్ చేయాలని కోరారు. పూర్తి పనులు చేసిన అప్రెంటీస్‌గా వున్న 2150 మందికి ఎటువంటి ఫైనల్ సెటిల్‌మెంట్ ఇవ్వడం సాధ్యంగాదని తెలియజేశారు. యాజమాన్యం చెప్పిందే వేదంగా కార్మికశాఖామంత్రి మాట్లాడడం విడ్డూరంగా వుంది. ఎన్నికల జిమ్మిక్కులో భాగంగానే ఈ సమావేశం జరిగింది. జీతాల చెల్లింపు కోర్టు రూ.190 కోట్లు కార్మికులకు చెల్లించాలని తీర్పు ఇచ్చింది. అయినా ఆ డబ్బులు అడగకూడదని యూనియన్లను ఒప్పించే ప్రయత్నం మంత్రి చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం మూసివేసిన తుంపాల షుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు ఇచ్చి తెరిపించింది. ఇందులో కేవలం 300 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 5000 మంది పనిచేస్తున్న చిట్టివలస జూట్ మిల్లు తెరిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిగా ప్రయత్నించలేదు.

జూట్‌మిల్లు స్థలాలు 70 ఎకరాలు అమ్ముకోవడానికి, రూ.25 కోట్లు బ్యాంకు బకాయిలు ఎగ్గొట్టడానికి యాజమాన్యం కుట్ర చేస్తున్నది. రూ.50కోట్లు పెట్టుబడి పెడితే 5 వేల మందికి ఉపాధి దొరికే జూట్‌మిల్లును తెరిపించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం జూట్‌మిల్లును స్వాధీనం చేసుకొని నడపాలని సిఐటియు మంత్రిని కోరింది.

## ఫిబ్రవరి 19న మాదిగల విశ్వరూప మహాసభ



విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్త మాదిగ రెల్లి కులాలు, వాటి ఉపకులాల ఆధ్వర్యంలో అమరావతిలో ఫిబ్రవరి 19వతేదీన జరగబోయే మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం విశాఖలో స్థానిక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తెలంగాణలో నడిచినా, ఏపీలో గెలిచినా అది కేవలం మాదిగ, రెల్లి, వాటి ఉపకులాల దయతోనే అన్న విషయం మరిచిపోయి మాలలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 13వతేదీన అమరావతిలో చంద్రబాబు పెట్టబోయే సభ, గతంలో మమతా బెనర్జీ బీజేపీ వ్యతిరేక కూటమితో పెట్టిన సభకంటే కూడా చాలా పెద్ద సభ నిర్వహించి తమ సత్తా చూసిస్తామన్నారు. ఈ కార్యాతఎరకమంలో కాంతారావు, చిన్న, మదుబాబు, సాధూరావు తదితరులు పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816329, 6371 ఫ్యాక్స్: 0891 2511140)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఎంఎస్‌ఐటి/0637/ఐపిఎంసి/18-19**

1. ఎన్‌డి(వి) వద్ద ఐటి విభాగము యొక్క "ఇంటిగ్రేటెడ్ ప్రాసెస్ మానిటరింగ్ సెంటర్" కొరకు డిపిఆర్ ఏర్పాటుకై కన్సల్టెన్సీ సర్వీసులు అద్దెకు తీసుకొనుటకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 67,500/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్ఐటి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **23 ఫిబ్రవరి 19** (1800 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0186/1819** డిజిఎమ్ (ఎమ్ఎస్)

# విజయభాను సంపాదకీయం

## దావోస్‌లో పెట్టుబడుల సదస్సు

సమకాలీన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధానాల కోసం ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు-2019 స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైంది. కానీ సదస్సు ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలను ఏ మేరకు తీర్చగలదనే ప్రశ్న ఎదురవుతున్నది. ఈ నెల 22న ప్రారంభమైన ఈ సదస్సు 25వ తేదీ వరకు ఐదు రోజులు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది ప్రతినిధులు హాజరవుతారు. వంద ప్రభుత్వాలు, వెయ్యి ప్రఖ్యాత కంపెనీలు కూడా ఈ సదస్సులో భాగస్వామ్యవుతున్నాయి. ఈసారి డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పు, నాలుగవ పారిశ్రామిక విప్లవానంతరం ప్రపంచం ముందున్న సమస్యలు, సవాళ్లను ప్రధానంగా చర్చించాలని నిర్ణయించారు. కానీ ప్రధాన దేశాల భాగస్వామ్యంతో సాగాల్సిన ఈ సదస్సు ఈసారి కళ తప్పిందనే చెప్పాలి. అమెరికా, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ఆసియా నుంచి అతి ప్రధానమైన చైనా, భారత్ కూడా హాజరుకావటం లేదు. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించవలసిన తరుణంలో ప్రధాన దేశాలే సదస్సుకు అంత ప్రాధాన్యమివ్వకపోవడం గమనార్హం. ప్రపంచ ఆర్థికస్థితిగతులు, ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక ఫోరం ప్రాధా న్యం మరింత పెరిగింది. ఈ మధ్య అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాల్లో జరుగుతున్న ప్రజాందోళనలు దీనికే అద్దం పడుతున్నాయి. కొంతకాలంగా అమెరికా సహా అభివృద్ధి చెందిన యూరప్ దేశాలన్నీ స్వీయ రక్షణ విధానాలను అనుసరించటంతో ప్రపచీకరణ విధానాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలుగటం, అమెరికా స్వీయరక్షణ విధానాలతో ఎగుమతులు, దిగుమతుల పై ఆంక్షలు విధించటం లాంటి చర్యల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఫ్రాన్స్‌లో ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నెలల తరబడి ఉద్య మిస్తున్నారు. ఇంధన ధరలు తగ్గించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికల సన్నాహాలు, ప్రచార పనుల కారణంగా ప్రధాని మోదీ దావోస్ సదస్సుకు హాజరుకావటం లేదన్నది బయటకు కనిపిస్తున్న కారణం. దావోస్ సదస్సులో పాల్గొనక పోవటానికి ట్రంప్, మోదీ తదితరులు స్థానిక కారణాలు చూపుతున్నా, అంతకన్నా ముఖ్యమైన విధానపరమైన అంశాలు కారణమై ఉం టాయన్నది ఊహించవచ్చు. నిన్నమొన్నటి దాకా ప్రపంచీకరణను నెత్తికెత్తుకున్న దేశాలే నేడు జాతీయవాద నినాదాలతో స్వీయరక్షణ విధానాలకు పెద్దపీట వేయటం ప్రధానంగా చెప్పుకోదగినది. వాతావరణ మార్పు ప్రధాన అంశంగా దావోస్ సదస్సులో చర్చనీయాంశం గా ఉన్నా, ప్యారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొ లుగడం ప్రపంచ దేశాలను హతాశులను చేసింది. ఈ కోవలోనే ప్రపంచ ఆర్థిక సదస్సు ఏ నిర్ణయాలు చేసినా అమలుచేసేవారు కరువైపో తున్న తరుణంలో దానివైపు చూసేవారు లేకపోవటం సహజ పరిణామమని చెప్పక తప్పదు. ఏటా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సమావేశాలకు ముందు అంతర్జాతీయ హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ప్రపంచ ఆర్థిక స్థితిగతులపై నివేదిక విడుదల చేయటం ఆనవాయితీ. ఈసారి తన నివేదికలో అనేక భీతిగొలిపే విషయాలను ప్రపంచం ముందు ఉం చింది. ప్రపంచవ్యాప్తంగా అశాంతి, సామాజిక ఆందోళనలకు నానాటికీ పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలే కారణమని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా సంపద పెరిగి అభివృద్ధి జరుగుతున్నా ఆర్థిక అంతరాలు పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమని సూచించింది. ఆక్స్‌ఫామ్ తన నివేదికలో గణాంకాలతో సహా దేశ దేశా ల అభివృద్ధి తీరును చెబుతూ ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంపద 12 శాతం పెరిగితే, అదే సాధారణ ప్రజలు, పేదల సంపద 11 శాతం క్షీణించిందని తెలిపింది. ప్రపంచ కుబేరులు రోజుకు 250 కోట్ల డాలర్ల సంపద పోగుచేసుకుంటున్నారని అంటూ, సంపద అందరికీ అందకపోవటం అశాంతికి ఆజ్యం పోస్తున్నదని వివరించింది. ఈ నేపథ్యంలోనే భారత్ గురించి కూడా కఠిన వాస్తవాలను తెలియజెప్పింది. దేశంలో ధనవంతుల సంపద 39 శాతం పెరుగగా, జనాభాలో సగభాగం సంపద మూడు శాతం మాత్రమే పెరిగిందని తెలిపింది. దేశంలో 77.4 శాతం సంపద పది శాతంగా ఉన్న ధనవంతుల దగ్గర పోగుపడి ఉండగా, మరోవైపు పది శాతం మంది అంటే 13.6 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఆకలి దప్పులతో అలమటిస్తున్నారని వాపోయింది.

# స్వచ్ఛ భారత్ మిషన్‌పై సదస్సు నిర్వహణ

**స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో మెదటి 10 స్థానాల్లో గుంటూరును నిలిపేందుకు కృషి చేస్తున్నాం**

**మున్సిపల్ కమిషనర్ శ్రీకేష్ లత్కర్**

**వారానికి కనీసం రెండు గంటలు స్వచ్ఛతకోసం ప్రజలు కేటాయించాలి**

**ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో అధికారి కె.ఎస్.ఆర్.మూర్తి**




గుంటూరుః మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక కె.ఎస్.ఆర్.టి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) పై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన క్షేత్ర ప్రచార విభాగం (ఫీల్డ్ ఔట్ రీచ్ బ్యూరో ) గుంటూరు కృష్ణా యూనిట్ ఈ సదస్సును నిర్వహించింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నగర మున్సిపల్ కమిషనర్ శ్రీకేష్ లత్కర్ (ఐ.ఎ.ఎస్) మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో 2019 సంవత్సరానికిగాను మొదటి పది స్థానాల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ స్థానం సంపాదించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంట్లోనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందిస్తే, దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని, స్వచ్ఛ భారత్ ని సాధించడంలో గ్రీన్ వర్కర్స్, పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో అధికారి కె.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ, గాంధీ మహాత్ముని 150 జయంతి, 2019 అక్టోబర్ 02 నాటికి భారత దేశాన్ని స్వచ్ఛభారత దేశంగా రూపుదిద్దే లక్ష్యంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకుకేంద్ర ప్రభుత్వం ఒక మిషన్ విధానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. వారానికి కనీసం రెండు గంటలు స్వచ్ఛతకు కేటాయించేందుకు ప్రజలందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజలను చైతన్య పరచడం ద్వారానే పరిశుభ్రతను మెరుగుపర్చవచ్చని ఆయన అన్నారు. స్వచ్ఛత ఒక అలవాటుగా మారాలని ఆయన ఆకాంక్షించారు.

మున్సిపల్ హెల్త్ అధికారి డా. జి. శోభారాణి మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ గృహాలుగా మరుగుదొడ్లను పరిగణించాలని, ఈ విషయం పట్ల గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాలలో పేదలుండే బస్తీలలో, ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఎదుర్కొంటున్న సమస్యని రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో, పేదల్లో ఆత్మన్యూనత తొలగించే ఉద్యమంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నగరంలో మరింత ముందుకు తీసుకు వెళుతున్నట్లు ఆమె వెల్లడించారు.

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా అంగన్ వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలింతలు, గర్భిణీ మహిళలకు పరిశుభ్రతగురించి వివరిస్తున్నట్లు ఆమె తెలిపారు.

డిబిఆర్సి సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శ్రీ దేవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పరిశుభ్రం గా ఉండడమే కాకుండా, వారి వారి గృహాల్లోనూ, వారి ఇంటి చుట్టుపక్కలా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించటం ద్వారా మన పర్యావరణాన్నికాపాడుకోవచ్చని, నగరాన్ని కాలుష్య రహితంగా చేసుకోవచ్చని తెలిపారు. ఐటిసి- వావ్ సంస్థకు చెందిన కోర్డినేటర్ శ్రీ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆరోగ్యం మహిళల చేతిలోనే ఉందని, ఇంట్లో ఉన్నపరిశుభ్రత మీదే ఆ ఇంటి సభ్యుల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గేయ నాటక విభాగానికి చెందిన కళాబృందాలు స్వచ్ఛ భారత్ పై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. స్వచ్ఛభారత్ అంశం పై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. స్వచ్ఛభారత్ పై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీ ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాపోధ్యాయులు శ్రీ వీరబాబు, ఐసిడిఎస్ సీడీపీవోలు శ్రీమతి. గౌరి శంకరి, శ్రీమతి అనూరాధ, క్షేత్ర ప్రచార విభాగం, గుంటూరు కృష్ణా సిబ్బంది,ఐసిడిఎస్ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెచ్చుకుందాం హోదా - అడ్డొచ్చే పార్టీలను ఓటుతో గద్దె దించుదాము



విశాఖపట్నం : వైఎపి నిడ్స్ చేంజ్ సదస్సులో విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాకుండా అడ్డుకున్న పార్టీలను గద్దె దించుదాము. ఓటును ఆయుధంగా చేసుకొని హోదా సాదించుకుందాము. విద్యార్థులు యుక్త కంఠంతో చెప్పారు. వై.ఎస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంత రావు ఆధ్వర్యంలో ఎన్.ఎ.డి. జంక్షన్‌లోని మహతి డిగ్రీకళాశాలలో వై.ఆంధ్రప్రదేశ్ నిడ్స్‌చేంజ్ పేరిట సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేల్‌ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల ఆసోషియేట్ ప్రొ॥ బి. శ్రీనివాసు మాట్లాడుటూ ఎన్నకల ముందు ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మించి బి.జే.పి మోసం చేసిదన్నారు. దానిని సాధించవలసిన టి.డి.పి ప్రభుత్వం పోరాటం చేయకుండా మోసం చేసిదన్నారు. ప్రత్యేక హోదా రాకపోవడంతో యువత ఉద్యోగాలురాక, వారి భవిష్యత్ ఆగమ్య గోచరంగా మారిందన్నరు. ఈ నేపద్యంలో ఉజ్యల భవిష్యత్‌కు రానున్న ఎన్నకల్లో యువత తమ ఓటు హక్కు సద్వినియెగం చేసుకొవలాని పిలుపునిచ్చారు.వై.ఎస్.ఆర్. విధ్యాప్రదాతగా విద్యార్థి లోకంలో నిలిచిపోయారన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థు లందరికి ఉన్నత విద్యా అందించరన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా ఆ పధకాన్ని నిర్విర్యం చేసిందన్నారు. హోదా ఇవ్వకుండా దగా చేసిన పార్టీలను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్. ఎస్.యు. వై.ఎస్.ఆర్.సి.పి విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతరావు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎమ్. కళ్యాణ్ విద్యార్థి విభాగం విశాఖపార్లమెంట్ ప్రధాన కార్యదర్శలు కార్తిక్, క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ మరియు అధిక సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

హోదాతో బంగారు భవిష్యత్ : ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా సంజీవిని లాంటిది. అది వస్తే యువత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. హోదాఇవ్వని రాకున్న అడ్డుకున్న పార్టీలను గద్దెదించాలి ఓటే దీనికి సరియైన మార్గం.

..... పవన్

## సమకవి సమయం

### 'చంద్రన్న... చంద్రుడు'

ఆలనలోన... పాలనలోన
చుక్కలలోన... చంద్రునివొలె
చల్లని పాలన - నివ్వేనన్నా చంద్రన
చీకటి లోకం కాకుండా!
వెలుగులు జిమ్మె
పూర్ణ చంద్రుడవు నువ్వేనన్నా! చంద్రన... ॥ఆ॥
"నీ చరితలో"
సునామీ చెలరేపే భీవత్సవానికి
ఆంధ్రావనిని - భూతల స్వర్గముగా
మార్చావన్నా - చంద్రన
విభజన-విషకల్లోలం వల్ల
విషదం చెందక
ఆంధ్రావనిని - అరణ్యవాసం కాకుండా!
అమరావతిని రాజధానిగా చేసే
మూల పురుషుడవు నివ్వేనన్నా!- చంద్రన్న... ॥ఆ॥
పథకాల - ప్రయోగశాలను నెలకొల్పె;
ప్రథముడవు - ప్రముధుడవు
నువ్వేనన్నా!... చంద్రన్న
నీ పథకాలు పేదలకు
శ్రీరామరక్షగా నిలవాలన్నా చంద్రన్న
ప్రజలే నీకు రక్షక కవచాలైతే;
నీకెందుకన్నా!... కవచ కుండలాలు... ॥ఆ॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 6301658066

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : చవితి రా.2.32; పుబ్బ రా.11.49; ఉ.వ.8.51ల 10.21; రా.తె.6.36.

గురువారం 24 -01 -2019

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులలు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవిత భాగ స్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారు లకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్య లెదుర వుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవ హారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యు త్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలో చనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రైవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు.

# సాయిబాబా చిన్న కథలు

## సంకీర్తన



### 'అమృతస్య పుత్రః'

అదే నిజమైన త్యాగము. త్యాగము వలన వైరాగ్యము, వైరాగ్యము వలన యోగము" అని బోధిస్తూ, అతనిని ఆలింగనం చేసుకున్నాడు." కానీ ఆ వ్యక్తి వణికి పోతూ వున్నాడు. భయం. ఆనందం అతనిలో కలుగుతున్నది. "స్వామీ! నా పాపములు మిమ్ములను అంట కుండుగాక" అని అన్నాడు అతడు.

చైతన్యుడు అతనిని అమాయకత్వమునకు నవ్వుతూ "అమాయ కుడా? ఇక్కడ నీవు, నేను ఒకటే. ఇదిగో నామమును ఉపదేశిస్తు న్నాను" అని చెవిలో ఏదో నామమును పలికాడు. చైతన్యుడు పలికిన నామము ఆ వ్యక్తి హృదయాల్ని సూటిగా తాకింది. ఆ క్షణములోనే అతనిలో పరివర్తన కలిగింది. ఆనందంతో "స్వామీ! నావంటి భాగ్యశాలి ఎవరూ ఉండరు. నేను పతితుడను కాను. పావనుడను. నన్ను ఇంత కాలము అంటుకుని వున్న దేహభ్రాంతి యీ క్షణము నుండి నన్ను వీడినది. "నేను నేనే" అని తెలుసు కున్నాను. నేను అమృత పుత్రుడను" అని చైతన్యునితో పలికాడు.

### పునరపి జననం

బలిచక్రవర్తి యొక్క కుమార్తె రత్నమాల బలిచక్రవర్తిని దానము అడిగే నిమిత్తము వచ్చిన వామనమూర్తిని చూచింది. దివ్యతేజస్సుతో, ముద్దులొలుకు మోముగల ఆ వటువును చూసి "ఆహా! ఎవరీ సుందరమూర్తి! మహా తేజోవంతుడుగా ఉంటున్నాడు. సమస్త కళలు ఇతని యందు మూర్తీభవించి యున్నవి. షోడశకళలతో వెలిగిపోతున్న ఈ బాలుడే నాకు పుత్రుడుగా జన్మించి వుంటే ఎంత బాగుండేది. అంతటి అదృష్టము కలుగుట సాధ్యమా! ఆ బాలునికి ప్రేమతో పాలిచ్చి లాలించి పాలించే భాగ్యము వుండేది కదా!" అని అనేక విధములుగా భావన చేసింది. అట్లు ఊహాలోకంలో పారవశ్యముతో మునిగి వున్నప్పుడు ఆమె వామనుడు తన తండ్రికి ఏమి అడిగినాడో, తన తండ్రి ఏమి యిస్తున్నాడో, అసలు అక్కడ ఏమి జరుగుతుందో గుర్తించలేదు. కొంత సేపటికి ఆమె కన్నులు తెరచి చూచేటప్పటికి తాను చూచిన దృశ్యము సహించలేకపోయింది. తన తండ్రి తలపై వామనుడు పాదము పెట్టి అణగద్రొక్కడం జరిగింది. రత్న మాలకు పట్టరానంత కోపము వచ్చింది. చిందులు త్రొక్కుతూ "నా తండ్రి శిరస్సుపై ఒక బీద బ్రాహ్మణుడు కాలు పెట్టి పాతాళమునకు అణగద్రొక్కుటయా!" అని ఆవేశముతో లేచింది. ఆమెలోని రాక్షసత్వం పైకి ఉబికింది. వామనుని చంపాలని ప్రయత్నించింది. బలిచక్రవర్తి సమయస్ఫూర్తితో ఆమెను సమాధానపరిచాడు. ఒక నిముషంలో ప్రేమ, మరొక నిముషంలో ద్వేషం ఈ రెండు పరస్పర వైరుధ్య ఉద్వేగాలకు గురి అయింది ఆమె. వామనునికి పాలివ్వాలని ఒక కోరిక.

...సశేషం






## మధురవాడలో ఏపీజీవీబీ సంచార ఏటీఎం సేవలు ప్రారంభం



మధురవాడ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులకు వారిఇంటివద్దే ఎటిఎం సేవలు అందించటానికి సంచార ఎటిఎం ని బుధవారం మధురవాడలో ప్రారంభించారు. దీనిద్వారా మధురవాడ, పిఎం పాలెం, కొమ్మాది, సాగర్ నగర్, విశాలాక్షినగర్ తదితర గ్రామాల్లోని ఖాతాదారులకు బ్యాంకింగ్ సదుపాయం సులభుతరం కానున్నది. ఈ పథకం చీూదీూ=్యా వారి సౌజన్యంతో ఏర్పాటు చేశామని అందరు ఈ అవకాశము వినియోగించుకోవాలని బ్రాంచ్ మేనేజర్ జ్యోతిర్మయి భావన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి. గౌతమ్, అకౌంటెంట్ ఎం.ఉమా, బ్యాంకు అధికారులు మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# తన శైలే సెపరేటు

### ఎస్పీపై ప్రశంసలు



విజయనగరం: శాంతి భద్రతలపరిరక్షణలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు తనదైన ముద్ర వేసారన్నారు. కేవలం పోలీసింగుకు మాత్రమే పరిమితంకాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు, ఎస్.పి.సి. కార్యక్రమంను సమర్ధవంతంగా జిల్లాలో అమలు చేసి, మంచిఫలితాలు సాధించారన్నారని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. విజయనగరం జిల్లా ఎస్పీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన జి. పాలరాజును విద్యాశాఖ ఘనంగా సన్మానించింది. పార్వతీపురం ప్రాజెక్టు అధికారి లక్ష్మీశా,. పార్వతీపురం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి లక్ష్మీశా మాట్లాడుతూ పాలరాజు రాజమండ్రి పుష్కరాల నిర్వహణలో పని చేసినట్లు, ఎప్పుడు నవ్వుతూ, ఎటువంటి టెన్షన్ లేకుండా విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తారన్నారు. గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ పోలీసింగును సమర్ధవంతంగా అమలు చేసారని, పోలీసుశాఖ కృషి ఫలితంగా నేడు విద్యార్థులు పోలీసు వృత్తి పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ఇటువంటి మంచి ఫలితాలు కేవలం సమర్ధవంతంగా పనిచేసే అధికారుల వల్లే సాధ్యమవుతుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి జి. నాగమణి మాట్లాడుతూ విద్యాశాఖతో పోలీసుశాఖకు ఎటువంటి సంబంధం లేనప్పటికి జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. అంతేకాకుండా, చాలా మంది ఉపాధ్యాయులకు, తనకు జిల్లా ఎస్పీ పాలరాజు గారు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్, పార్వతీపురం పిఒ లక్ష్మీశా, ఒఎస్‌డి జె. రామమోహన రావు, డిఈఒ జి. నాగమణి, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి. శేషు, జి. రామకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బండారు సతీమణిని మర్యాదపూర్వకంగా కలిసిన అభి



పరవాడ:పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సతీమణి బండారు మాధవి లత అమెరికా నుంచి విశాఖపట్నం విచ్చేసిన సంధర్భంగా వెన్నెలపాలెం తెలుగుదేశము పార్టీ నాయకులు లోకిరెడ్డి సన్యాశినాయుడు (అభి) విమానాశ్రంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశారు.

## సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



అనకాపల్లి : భారత దేశ స్వాతంత్ర్య యోధుల్లో ఒకరైన స్వర్గీయ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, సురభి హరీష్, వాకాడ మదన్, మారిశెట్టి శ్రీను, వెల్లంకి గోవిందు, మళ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్



విజయనగరం : స్థానిక దాసన్నపేట ప్రాంతంలో ఉత్తరాంధ్ర బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎన్ఆర్ఐ ఆసుపత్రి, ఇండియన్ దంతవైద్యశాల వైద్యులు మురపాల బాలాజీ, సుప్పగిరి సౌజన్యంతో మూడురోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంఘ ఉత్తరాంధ్ర అధ్యక్షులు గొలగాని రమేష్ యాదవ్ తెలిపారు. జిల్లాలో 70 శాతం మంది ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని, కార్పరేట్ వైద్యం అందుబాటులో వారికి ఉండదని ఈ మేరకు సామాజిక కార్యక్రమాల్లో భాగంగా దీనిని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ప్రసాద్, మనోజ్ ఖన్నా, సాయి, మజ్జి అప్పారావు, శ్రీను, నరేష్, భరణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్మీడియట్ విద్య స్వర్ణోత్సవాలు

### రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ఇంటర్మీడియట్ విద్య స్వర్ణోత్సవ వేడుకలు ఈనెల 24వతేదీన ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర మానవ వనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు పాత్రికేయులకు తెలిపారు. బుధవారం మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్మీడియటఃం విద్య 1968 నుండి 1918 వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. పండగ వాతావరణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎంతోమంది ప్రముఖులు రానున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి సందేశాన్ని పంపనున్నారని తెలిపారు. రాష్ట్రంలో పటిష్ట మైన విద్యా విధానం ఉందని, అన్ని పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ బి.ఉదయలక్ష్మి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

### -18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు

### - ఓటర్ల జాబితాను పక్కాగా తయారుచేయాలి - సిఇఓ గోపాలకృష్ణ ద్వివేది



జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలకు సంబం ధించిన వీడియోలను తీసి డాక్యు మెంటరీ చేయా లన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగ వంతం చేయాలని, ఆయా కాలేజీలలో అవగాహన కార్య క్రమాలను ఏర్పాటు చేసి ఓటర్ల నమోదను చేపట్టాలన్నారు.

విశాఖపట్నం : ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నియోజకవర్గాలు, పోలింగ్ స్టేషన్లు, జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలనను సరించి ఓటర్ల జాబితా పక్కాగా వుండి ఏమాత్రం తేడా లేకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్, జెసి-2 డా.సిరి, డిఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డిటిలు, కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్ సూపరిం టెండెంట్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం

### - ముత్తంశెట్టి శ్రీనివాసరావు - ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



సబ్బవరం : ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలో పలు గ్రామాల్లో మెల్లుప్పి, మర్రిపాలెం, బోధవలస, అమృతపురం, చినవంగలి, కొరిపాక, బంగారమ్మపాలెం, నారపాడు, పెదయాత పాలెం, చినయాతపాలెం గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేశారు. ఆరిపాక పంచాయితీలో పెదయాతపాలెం గ్రామంలో కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలు రూపాయలు ఎంపీ అవంతి శ్రీనివాసరావు మంజూరు చేశారు. బీటీ రోడ్డు రెన్యువల్‌కు రూ.16లక్షలు ఎమ్మెల్యే బండారు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుందని అన్నారు. పేద ప్రజల కోసం ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణం గావించామని, వయోవృద్ధులకు రూ.1000 పింఛన్‌కంటే రూ.2వేలు పెంచామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తున్నామన్నారు. రైతు అన్నలకు రుణమాఫీ చేశామని, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేశామని, ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రానున్న ఎన్నికలలో అభివబుది&&ధని చూసి ఓటు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గండి దేముడు, గండి ముత్యాలునాయుడు, శరగడం శంకరరావు, దొడ్డి ప్రకాషం, గవర అప్పారావు, కె.శ్రీను, పల్లి తాతారావు, రేషిపూడి రమణ, కొత్తూరు గెడ్డప్ప, బొండా సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపురంలో జిల్లాస్థాయి మహిళా కబడ్డీ పోటీలు

### - క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుంది - ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు



సబ్బవరం : క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని మొగిలిపురం గ్రామంలో బుధవారం జిల్లాస్థాయి మహిళా కబాడీ పోటీలను ఎంపీపీ గొర్లె ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ పోటీలు రాములువారి తీర్థం సందర్భంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ఆధ్వర్యంలో మహిళా కబాడీ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంమే కాకుండా శరీర ధారుడ్యం కలుగుతుందన్నారు. క్రీడలలో పోటీతత్వం అలవర్చుకోవాలన్నారు. క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు రాష్ట్రానికే కాకుండా దేశానికే మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని క్రీడాకారులను కోరారు. అనంతరం క్రీడలలో 6జట్లు పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గండి రవికుమార్, సత్యం, దేముడు, బి.దేముడు బాబు, ధనిమిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపురం నుండి బోని రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : వి.యం.ఆర్.డి. ఆధ్వర్యంలో ఆనందపురం మండలంలో ఆనందపురం నుండి బోని గ్రామము వరకు మాష్టారు ప్లన్ రోడ్డు నిర్మాణం పనులకు బుదవారం మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జీ విజయ్ బాబు, మాజీ మంత్రివర్యులు అప్పల నరింహరాజు , డి.యల్.డి.ఏ చైర్మన్ గాడు వెంకటపృడు, ఎ.యం.సి చైర్మన్ కోరాడ నాగభూషణం, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు, మాజీ యం.పి.పి కోరాడ రాజబాబు, యం.పి.పి చెన్నా వరలక్ష్మి నర్సింగరావు, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షుడు బి. ఆర్.బి. నాయుడు, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, కార్యదర్శి దొడ్డి.పద్మావతి, మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ సూర్యనారయణ, కాకర రమణ, పి.అప్పారావు, గండ్రెడ్డి సోము నాయుడు మరియు స్థానిక అధి కారులు, యం.పి.టి.సి లు మరియు మాజీ సర్పంచ్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్, మాజీ మంత్రి ఆర్ఎస్.డిపి.ఎఎన్ రాజుల జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ మరియు భీముని పట్నం మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు రాజా సాగి దేవి ప్రసన్న అప్పల నరసింహ రాజుల యొక్క జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి గంటా కార్యాలయం లో బుధవారం డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు గంటా నూకరాజు, గొలగాని నరేంద్రకుమార్ సమ క్షంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, ఊళ్ళ దుర్గారావు, కనకల అప్పల నాయుడు, గూడుపు రాజు, నెక్కళ్ళ వెంకటరావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, గండిబోయిన పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కు కృతజ్ఞతలు తెలిపిన తూర్పు కాపు సంఘం

### గంటా.... అవంతికి దన్యవాదాలు



అనకాపల్లి : కాపులకు రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల తూర్పు కాపు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు. విశాఖ పట్నంలోని ప్రభుత్వ అతిధి గృహంలో సంఘం నాయకులు మాజీ జెడ్పీటీసీ పోల్నాటి అప్పారావు, మామిడి చిన్నారావు, సకల గోవింద, తదితరులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి అగ్రవర్ణాలలో ఉన్న, పేదలకు రిజర్వేషన్లతోపాటు, కాపులకు రిజర్వేషన్ల సంఖ్యను పెంచడం పట్ల దన్యవాదాలు తెలిపారు. అందుకు ఎంపీ అవంతి శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చూపిన చొరవ విస్మరించ´లేనిదని అన్నారు. ఈ నిర్ణయం వలన కాపులలో పేదలతో పాటు, విద్యార్థులు విద్య ఉద్యోగ రంగాలలో మంచి ఫలితాలు పొందుతారని, హర్షం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలక సత్యనారాయణ, తాడి రామకృష్ణ తాకాశి బాబు, యలమంచిలి వెంకటరావు పాల్గొన్నారు.

### ఏడో వేతన సంఘ సిఫార్సులను అమలు చేయాలి

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది డిమాండ్



యానాం: ఏడో వేతన సంఘ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం మూడో రోజు కూడా స్థానిక అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విధులు బహిష్కరించి కళాసాల ఆవరణలో నిరసన చేపట్టారు. పుదుచ్చేరి ప్రభుత్వ సొసైటీ కాలేజీలు టీచింగు, నాన్‌టీచింగ్ స్టాఫ్ జె.ఎ.సి. ఇచ్చిన పిలుపు మేరకు వారు విదులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడో వేతన సంఘ సిఫార్సులను, సెంట్రల్ పై కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పుదుచ్చేరి, యానాం, కారైకాల్, మాహె ప్రాంతాలలోని 18 ప్రభుత్వ సొసైటీ కళాశాలలకు ఏడవ వేతన సంఘ సిఫార్సులను పుదుచ్చేరి ప్రభుత్వం అమలు చేయకుండా వివక్ష ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు ఎం. తనికాచలం, టి.పి. శాంతి, డాక్టర్ సాయిరాం సుందరం, పి. కార్తిక్, ఎ. కరుణాకరన్, ఎ. నాగఅజ్మీరా, వివిఎల్‌పి రాజు, పి.డి. సెంథిల్ వేల్, పిఎస్ ప్రసాదరావు, పెను పొమ రాంబాబు, ఎస్ గణేష్ రావు, పి. ఏడుకొండలు, డి. సత్యనారాయణ, పి. సత్యనారాయణ, కె. ఆనంద్, పి. వి. రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ పోరాటానికి విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు మద్దతు పలికారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధే టిడిపి లక్ష్యం

పెద్దాపురం: ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. బుధవారం మండలంలో ఉలిమేశ్వరం గ్రామంలో రూ. 65 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేయడానికి మీ సహకారం ఇవ్వాలని మంత్రి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడాల రమేష్, జడ్‌పిటిసి శివనాగరాజు, ఆత్మా చైర్మన్, రాంబాబు, గుడా సభ్యులు నాని, కె. కోటి, కె. సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళల మాజీ సర్పంచ్‌లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్...ఆధ్వర్యంలో

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




విశాఖపట్నం: మీరంతా నిజమైన భారతీయులుగా మసులుకోవాలి. క్షణం సేపుకూడ భవిష్యత్తుపట్ల విశ్వాసాన్ని కోల్పోవద్దు - నేతాజీ. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 120 వ జయంతి సందర్భంగా. నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్...ఆధ్వర్యంలో విశాఖపట్నం బీచ్ రోడ్ లో గల నేతాజీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించడమ్ జరిగింది. ఈ సందర్భంగా.. నేషనల్ ఎస్సీఎస్టీ వింగ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అయిత శివకుమార్ మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ వ్యవస్థాపికులు: భారత మాత ముద్దుబిడ్డ,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి-శుభాకాంక్షలు తెలుపుతూ.. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని తెలిపారు.. జాతీయ ఓబీసీ యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్ మాట్లాడుతూ సాయుధ పోరాటమే స్వాతంత్ర్యాన్ని సాధించగలదని నమ్మి, ఆచరణలో పెట్టి.. జాతిలో స్ఫూర్తిని నింపిన మహనీయుడు నేతాజీ గారు. ఆయన జయంతి సందర్భంగా దేశానికి ఆ మహనీయడందించిన సేవలను స్మరిస్తూ..దేశం కోసం యువత పాటుపడాలని కోరారు. నేషనల్ ఒమెన్స్ వింగ్.. జాతీయ అధికార ప్రతినిధి మంచా నగమల్లీశ్వరి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో గొప్ప వ్యక్తులందరి జనన మరణాలు కనిపిస్తాయి..కాని జననమే తప్ప మరణం నమోదు కాని వ్యక్తి ఒక్కరే.... ఆయనే సుభాష్ చంద్రబోస్..అని తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత సేన నాయకులు మల్లికార్జునరావు, ఓబీసీ యూత్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు అనిల్, స్వప్న, సంఘ సేవకురాలు ఝాన్సీ పాల్గొన్నారు.

### 40వ రోజుకు చేరిన

## సహకార ఉద్యోగుల దీక్షలు

తాళ్లరేవు: సహకార ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలంటూ చేపట్టిన నిరవధిక దీక్షలు బుధవారానికి 40వ రోజుకు చేరుకున్నాయి. తాళ్లరేవు సహకార బ్రాంచి కార్యాలయం వద్ద ఉద్యోగులు దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల జిల్లా అధ్యక్షుడు ఒల్లు రాజుబాబు, సహకార ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సాంఘీబావం తెలిపారు. డిసెంబర్ 7నుండి సహకార ఉద్యోగులు దీక్షలు చేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం ధారణం అన్నారు. క్షేత్రస్థాయిలో సొసైటీల ద్వారా అనేక సేవలను రైతులకు అందిస్తున్న ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చకుండా కాలయాపనచేసి వారి సంఘాలలో ఐక్యత లేకుండా ప్రభుత్వం కుట్రచేస్తుందన్నారు. మరోసారి జరిగే మంత్రి వర్గ సమావేశంలో సహకార ఉద్యోగుల సమస్యలపై చర్చించి ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార ఉద్యోగులు బి. రమణ, సిజిఎస్ రెడ్డి, టి. రాజేష్, గోవింద్, ఎల్.వి. రాజు, శ్రీరామ కిరణ్‌మూర్తి, ప్రసాద్, త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

### అనునిత్యం పాఠశాలలు తనిఖీచేయాలి : గవర్నర్

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను అను నిత్యం అధికారులు తప్పనిసరిగా తనిఖీ నిర్వహించాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీచేసి కిరణ్‌బేడి ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ పి.టి. రుద్రగౌడ్‌కు పలు ఆదేశాలు జారీచేశారు. హెల్ప్‌డెస్క్ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రోజువారి తనికీల వివరాలు ఉన్నతాధికారులకు విద్యాశాఖ మంత్రికి పంపించాలని పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్ళే బస్సులను పోలీసు కంట్రోల్ రూంతో అనుసంధానం చేయించాలని ఉపాధ్యాయులు అందరూ తమ సబ్జెక్టులో సుశిక్షితులుగా ఉండేందుకు తగిన శిక్షణ కల్పిస్తుండాలని సూచించారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అధికారులకు తమ శాఖలకు సంబంధించిన నియమని బంధనలపై పరీక్షలు నిర్వహిస్తున్న బేడి వైఖరితో పుదుచ్చేరి వ్యాప్తంగా అధికార యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

### చంద్రబాబు ఆశీస్సులతో...

## ఎమ్మెల్యేగా పోటీ చేస్తా: శేరు చిన్న



కాకినాడ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అవకాశం ఇస్తే కాకినాడ సిటీ నుండి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తానని శేరు మీరమ్మ చారిట బుల్ ట్రస్ట్ ఛైర్మన్ శేరు చిన్న ప్రకటించారు. బుధవారం స్థానిక జయ రెసిడెన్సిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత 20సం॥లుగా తాను తెదేపా కార్యకర్తగా కొనసాగుతున్నానన్నారు. తనకు అవకాశం ఇస్తేజిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేసారు. ప్రస్తుతం తన తల్లి దండ్రుల పేరుమీద శేరు వీరమ్మ సత్యం చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రస్టు ద్వారా సామాజిక సేవాకార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నానని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతీ విద్యార్థికి నోట్ పుస్తకాల పంపిణీ చేయడంజరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదోతరగతిలో10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.25వేల పారితోషకం అందజేస్తానన్నారు. 19 మంది శాసన సభ్యులతో చర్చించి వారిగ్రామాలలో గల పాఠశాలలకు కావలసిన వసతులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు రూ.5లక్షల బీమా పాలసి ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు.ప్రోసెసింగ్ ప్లాంట్‌లలో పనిచేసే కార్మికులకు కనీసవేతనం కేవలంరూ.250 లు ఇస్తున్నారని దీనిపై పోరాడి పనికి తగిన వేతనం ఇచ్చేందుకు తన వంతు కృషిచేస్తానని చిన్నా అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటిశాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో యాళ్ళ పట్టాభి, మాజీ కౌన్సిలర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందించిన సంఘ సభ్యులు



మధురవాడ: నూతనంగా ఎన్నికయిన సంగం సభ్యులు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందించారు.

నగరాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అలాగే బీసీ - డీ నుంచి బీసీ -ఏ కు మార్చాలని , ప్రత్యకంగా 100 కోట్లతో ఒక కార్పరేషన్ కేటాయించాలని వినతిపత్రంలో మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రంలో స్థానిక కుల పెద్దలు, రాజకీయ నాయకులు పాతిన వరం పాతిన సుమన్ వెంక టరావు, పాతిన హనుమంతరావు, జగుపిల్లి అప్పలరాజు, వాండ్రాసిఅప్పలరాజు, బాయన శ్రీనివాసరావు, తమ్మినా శ్రీనివాసరావు, పిళ్ళా పాపారావు తదితరులు పాల్గున్నారు

## విద్యార్థుల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం కాట్రేనికోన ఎంపిపి పాఠశాలలో బుధవారం విద్యార్థుల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్. విజయ దుర్గారావు మాట్లాడుతూ ఆయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆ దిశగా పోరాటం చేసిన సుభాష్ చంద్రబోస్‌ను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఆయన జీవిత చరిత్రలో ముఖ్యమైన విషయాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానిక పాఠశాల ఆవరణలో గులాబీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 39వ రోజుకు చేరిన సొసైటీ ఉద్యోగుల సమ్మె

## జడ్పీటీసీకు వినతిపత్రం అందజేసిన సొసైటీ ఉద్యోగులు



కాట్రేనికోన : సొసైటీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె నేటికి 39వ రోజుకు చేరుకుంది. అనంతరం బుధవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల జడ్పీటీసీ సభ్యులు నాగిడి నాగేశ్వరరావుకు అందజేశారు.సహకార సంఘంలో ఖాళీలను సంఘ ఉద్యోగులతో భర్తీ చేయాలని కోరుతూ 39రోజుల నుండి ఆందోళన చేపట్టిన ప్రభుత్వం పట్టించుపోవడం చాలా దారుణమని సొసైటీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యర్రంశెట్టి రామచంద్రరావు అన్నారు. ఈ సమావేశంలో దంతులూరి రామకృష్ణంరాజు కొండేటి సత్యనారాయణ కోటిపల్లి శ్రీ రామప్రసాద్ సుధా వెంకటేశ్వరావు శంకర్ కృష్ణమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంత గృహాలు అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి భారీ సంఖ్యలో గృహ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. పలు పేద కుటుంబాలకు పరవాడలో గృహాలు మంజూరు అయ్యాయి ఈ మేరకు కేటాయింపు పత్రాలను వారికి బుధవారం అందించారు. ప్రభుత్వ గృహాలు కోసం ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ ఇల్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. నిరుపేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని డబ్బులు వసూలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులడిగితే వెంటనే తనకు ఫోన్ చేయాలన్నారు. లేదా 1100 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, కోటేశ్వరరెడ్డి, సింహాచలం, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



విశాఖపట్నం: బుధవారం భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 122 వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ కాళీమాత గుడి దగ్గర ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పివిఎన్ మాధవ్ విచ్చేసారు.

ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో చిరంజీవిగా నిలిచిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని అన్నారు. సుభాష్ చంద్ర బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేసారు అని, గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన అని అన్నారు. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించారని, దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డారని తెలిపారు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైనప్పుడు ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దానినే ఒక సువర్ణవకాశంగా నేతాజీ భావించి యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపానుదేశాలలో పర్యటించి జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసారు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరిచారు అని గుర్తుచేశారు.

నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర మాట్లాడుతూ భారత దేశపు స్వాతంత్ర్యంలో సుభాష్ చంద్ర బోస్ పాత్ర కీలకం అని అభివర్ణించారు. 1943లో సుభాష్ చంద్ర బోస్ రాకతో సైన్యం ఏర్పాటుకు కొత్త ఊపిరులూదినట్లైంది అని, అదే సంవత్సరంలో జూలైలో సింగపూర్ లో జరిగిన మీటింగ్‌లో రాష్ బిహారీ బోస్ సుభాష్ చంద్రబోస్ కు సంస్థ పగ్గాలు అప్పగించారు అని, బోస్ పిలుపుతో చాలా మంది దేశ భక్తులు సైన్యంలో చేరడమే కాకుండా దానికి ఆర్థిక సహాయం కూడా అందించారని తెలిపారు. భారత జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ఉత్తేజ పూరితమైనవిగా చెబుతూ ఏమనగా మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని అన్నారు అని గుర్తు చేసారు.

ఈ కార్యక్రమంలో బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేంద్ర ప్రకాష్, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, విశాఖపట్నం సౌత్ అసెంబ్లీ కన్వీనర్ రామ్ కుమార్, ప్రసాద్, దానేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం: ఈ నెల 24న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మరియు బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ సిఇఒ డివి రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం, మధ్యాహ్నం 2 గంటలకు బడ్జెట్ సమావేశం జరుగునని ఈ సమావేశాలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

### డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం కాట్రేనికోన ప్రముఖ గేటు సెంటర్ పరిధిలోని ఆటోస్టాండ్ నుంచి స్థానిక బి ఎస్ ఎన్ ఎల్ టవర్ వరకు ఎంపీ నిధులతో బుధవారం మండల జడ్పీటీసీ సభ్యులు నాగిడి నాగేశ్వరరావు డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పరిశుభ్రతకు అన్ని విధాలా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి పృథ్వీరాజ్, వాసం శెట్టి నాగేశ్వర రావు, కోటిపల్లి సత్యనారాయణ, జంగా శ్రీనివాసరావు, గెద్దాడ శ్రీనివాస్, సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సాంఘిక, ఆర్థిక స్థితిగతులపై ప్రజా అభిప్రాయ సేకరణ



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ మత్స్యకారుల సాంఘిక, ఆర్థిక స్థితిగతుల అధ్యయన కమిటీ ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ బుధవారం ఆంధ్రా యూనివర్శిటి ప్లాటినం వసతి గృహంలో జరిగింది. మత్స్యకారులను ఎస్టీ జాబితలో చేర్చమని ఉత్తరాంధ్ర మత్స్యకారుల సమాఖ్య కమిటీ సభ్యులు ఆచార్య రంగారావు, ఆచార్య సంపత్‌కుమార్, ఆచార్య సత్యపాల్‌లను కలసి వినతి పత్రం ఇవ్వడమైనది, ఈ కార్యక్రమంలో కమీటీ సభ్యులు చింతపల్లి పోలరోజు, తిత్తిసాయి బలరాం, చింతకాయల స్వామిబాబు, గణగళ్ళరామరాజు, ఉమ్మడి ఎల్లరావు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం వైశ్యసంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా "నంబూరి, వరదా"



అమలాపురం: అమలాపురం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి వైశ్యసంఘ సర్వసభ్య సమావేశం నచ్చుగోళ్ళ జనార్ధనరావు కళ్యాణ మండపంలో సంఘ అధ్యక్షులు యెండూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుపు తూ సంఘ పటిష్టకు అందరూ కృషిచేయాలని కోరారు. అనంతరం 2019-2021సంవత్సరాలకు నూతన అధ్యక్షుని ఎన్నికను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పూర్వపు కార్యదర్శి కొల్లూరి చినబాబు ప్రతిపాదించగా సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ సంఘ నూతన అధ్యక్షునిగా నంబూరి మూర్తిబాబును, ప్రదాన కార్యదర్శిగా వరదా సూరిబాబును, కోశాధికారిగా తటవర్తి బంగారంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికకాబడిన మూర్తి,సూరిబాబు, బంగారంలు మాట్లాడుతూ సభ్యులు తమపై ఉంచిన బాధ్యతను గుర్తెరిగి సంఘ అభివృద్ధికి పాటుపడతామన్నారు. తొందరలోనే పూర్తిస్థాయి కార్యవర్గన్ని ఏర్పాటుచేసి నూతన కార్యవర్గంతో పాటు ప్రమాణస్వీకారం చేస్తామన్నారు. ఈ సందర్బంగా గడియార స్తంభం సెంటర్‌లోని జాతిపిత, మహాత్మగాంది విగ్రహానికి సర్క్యులర్ బజార్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వంకాయల కాశీ,నంబూరి సత్యనారాయణ మూర్తి,యెండూరి వెంకట్రామయ్యలతోపాటు పటువు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమిలిలో అన్న క్యాంటిన్ ప్రారంభించిన

# హెూంమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప

భీమునిపట్నం: భీమునిపట్నం లో స్థానిక మేదర్ వీధిలో లో కొత్తగా నిర్మించిన అన్న క్యాంటిన్ ను మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు మరియు రాష్ట్ర హెూంమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప చేతులమీదుగా బుదవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఎంపి అవంతి శ్రీనివాసరావు ఎంఎల్ లు బండారు సత్యనారాయణ మూర్తి,పంచకర్ల రమేష్ బాబు,భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు, జీ.వి.ఎం.సి. ఇ ఇ ఉదయ బాస్కర్ ,భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, భీమిలి ఎంపి.పి యరబాల క్రిష్ణవేణి అనీల్ ప్రసాద్, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా.నూకరాజు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, కార్యదర్శి దొడ్డి.పద్మావతి, జహనార మరియు స్థానిక నాయకులు గాడు సన్యాసినాయుడు ,క ృష్ణారావు మాస్టర్ కాసరపు. నాగరాజు, గిడుతూరి. శ్రీనివాసరావు, కొక్కిరి.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# జంగా జనార్దన మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వితీయ వార్షికోత్సవం



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం ఇమ్మిడివరం గ్రామంలోని బుద వారం "మధర్‌ధెరిసా వృద్ధాశ్రామంలో ట్రస్టు వ్యవస్థాపకుడు జంగా రాజేంద్రకుమార్ "అద్వ ర్యంలో ట్రస్ట్ ద్వితీయవార్షికోత్సవం సందర్బంగా నేతాజీ సుబాష్ చంద్రబోస్ 122 జయంతిని పురస్కరించుకోని నిర్వహించిన కార్యక్రమానికి రాజేంద్రకుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన బి.జె.పి రాష్ట్ర అధికార ప్రతినిది నల్లా పవన్‌కుమార్ మాట్లాడుతూ ఈ మద్యకాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువవ్వడం విచారకరమన్నారు.జన్మనిచ్చిన తల్లితండ్రులు దైవసమానులని అటువంటి వారికి సాయంగా ఉండవలసిన సంతానం వారిని నిరలక్ష్యం చేస్తూన్నారన్నారు. ఇటువంటివారికి హృద్దాశ్రామాలు నీడనిస్తున్నప్పటికి ఇటువంటి హృద్దాశ్రామాలు పెరగడం మంచిదికాదన్నారు. దినిని విద్యార్ధి దశలోనే పిల్లలకు మంచి నైతిక విలువలతో కూడిన విధ్యను అందించి సంస్కార వంతులుగా మార్చడం ద్వారా అరికట్ట వచ్చాన్నా రు. అనంతరం మదర్‌ధెరిస్సా హృద్దాశ్రామం వ్యవస్థాపకుడు విక్టర్‌ను జంగా జనార్దన మెమో రియల్ చారిటబల్ ట్రస్టు అధ్యక్షులు జంగా రాజేంద్రకుమార్ ఘనంగా సన్మానించారు. ఆశ్రమంలోని హృద్ధులకు బియ్యం, పళ్ళు, స్వీట్స్, ప్లాసిక్ బకెట్ సమానులు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బి.జె.పి నాయకులు కర్రి తాతారావు, సంసాని రత్నకుమార్, పద్మనీ కుమార్, అరవింద్, సుందర్, ఎస్.సి. యూనియన్ నాయకులు ఉండ్రు బాబ్జి, వరసాల చలం,కందికట్ల రేవంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంతా బోగస్?

### -గణాంకాలన్నీ మోసపూరితం
### -అడ్డగోలు నిర్ణయాలతో ప్రజాధనం వ్రృథా
### -కేంద్రం తీరును కడిగిపారేసిన కాగ్
### -ఖజానాను నింపేందుకు తప్పుడు నిర్ణయాలు
### -బలవంతపు విలీనాలు, వాటాల అమ్మకం అంటూ ఆగ్రహం




న్యూఢిల్లీ: వచ్చే నెల 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంట్‌లో రాబోయే ఆర్థిక సంవత్సరానికి (2019-20)గాను వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఈసారి బడ్జెట్.. మధ్యంతర లేదా ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్ అవుతుంది. కాబట్టి పద్దుపై తుది నిర్ణయం ఎన్నికల అనంతరం కొలువుదీరే కొత్త ప్రభుత్వానిదే. అయినప్పటికీ మరోసారి అధికారంలోకి వస్తామన్న ధీమాతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. తమ సర్కారు లక్ష్యాలను ప్రతిబింబించేలా భారీ బడ్జెట్‌నే ప్రకటించవచ్చు. అయితే సమస్యల్లా ఈ బడ్జెట్ గణాంకాలు చాలా మోసపూరితంగా ఉండే అవకాశాలుండటమే. ఎందుకంటే ఇది కోరుకున్న బడ్జెట్ కాదు. సంప్రదాయం ప్రకారం తీసుకువస్తున్నది. అసలు బడ్జెట్ ముఖచిత్రం, దాని అమలు అన్నది.. ఎన్నికల్లో గెలిచిన పార్టీ చేతుల్లో ఉంటుంది. ఈ విషయాన్ని పక్కనబెడితే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం మునుపెన్నడూలేని ఓ ఆరు మార్గాల్లో తమ వ్యయాన్ని దాచిపెడుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ నెలారంభంలో పార్లమెంట్‌కు సమర్పించిన ఓ నివేదికలో చాలా ప్రభుత్వ రాయితీల ఖర్చుపై కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది. బడ్జెట్‌లో చాలాచాలా తక్కువచేసి చెబుతున్నట్లు పేర్కొన్నది. దేశ జీడీపీలో ద్రవ్యలోటును గత ఆర్థిక సంవత్సరం (2017-18) 3.5 శాతానికి అదుపు చేసిన మోదీ సర్కారు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018-19) 3.3 శాతానికే కట్టడి చేయాలని నిర్దేశించుకున్న సంగతి విదితమే. అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నది ప్రభుత్వం. దీంతో తొలి ఎనిమిది నెలల్లోనే లక్ష్యాన్ని దాటి ద్రవ్యలోటు నమోదవగా, నిధుల కోసం అనేక మార్గాలను అన్వేషిస్తున్నది. కాగ్ నివేదిక దీన్నే ప్రతిబింబించగా, ప్రభుత్వ అపరిమిత వ్యయంపట్ల హెచ్చరికలు చేస్తున్నది. రైతులకు ఎరువుల సబ్సిడీ, విద్యుత్, రైల్వేల్లో పెట్టుబడులు తదితర అంశాలు పారదర్శకంగా ఉండట్లేదని సూచిస్తున్నది. బడ్జెట్‌లో చెబుతున్నదానికి, చేస్తున్నదానికి సంబంధం లేదంటున్నది. ఈ క్రమంలో ఎన్నికలకు ముందు బడ్జెట్ కావడంతో మరిన్ని గారడీ అంకెలు ఉండనున్నాయా? అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.

#### అనాలోచిత నిర్ణయాలు

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను ముఖ్యంగా ద్రవ్యలోటు లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయంటూ కాగ్ మండిపడింది. ప్రధానంగా చిన్న మొత్తాల పొదుపు పథకం నిధులు దుర్వినియోగం అవుతున్నాయన్నది. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలు పోగేసుకుంటున్న కష్టార్జితాన్ని.. బాధ్యతాయుతమైన పెట్టుబడులతో పదింతలు చేయాల్సిందిపోయి దివాలా అంచున ఉన్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలను రక్షించడానికి వెచ్చిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే పీకల్లోతు నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు ఆర్థిక సాయం చేస్తున్నదని, దీనివల్ల ఏం లాభమని నిలదీయడం గమనార్హం. అంతేగాక ఆర్థికంగా పరిపుష్ఠంగా ఉన్న సంస్థలను.. నష్టాల్లో ఉన్న సంస్థలతో విలీనం చేస్తున్నదంటూ పవర్ ఫైనాన్స్ కార్ప్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌ల కలయిక వ్యవహారాన్ని ఉదహరించింది. ఖజానాను నింపేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లో అనవసరపు పెట్టుబడుల ఉపసంహరణలు చేస్తున్నారంటూ విమర్శించింది.

#### మరికొన్ని సంస్థలూ ఆందోళన

కాగ్‌తోపాటు మరికొన్ని ఆర్థిక సంస్థలూ ప్రభుత్వ వ్యయాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హెచ్ఎస్‌బీసీ, బ్లూంబర్గ్ ఎల్‌పీ వంటి అంతర్జాతీయ ఆర్థిక రంగ విశ్లేషణాత్మక దిగ్గజాలు వీటిలో ఉండటం విశేషం. 2015-16 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 2017-18లో ప్రభుత్వ అప్పులు పెరిగినట్లు తెలుస్తున్నదని, ఖర్చులు కూడా విపరీతంగా అవుతున్నాయని వివరించాయి. ఆదాయం తక్కువగా ఉన్న వేళ వ్యయం పెరిగితే ఆర్థిక క్రమశిక్షణకు భంగం వాటిల్లుతుందని నిపుణులు అంటున్నారు. ఈసారి ద్రవ్యలోటు లక్ష్యాలు దెబ్బతినడం ఖాయమన్న అభిప్రాయాలు వారి నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ అవసరాల కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి, మరికొన్ని ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మధ్యంతర డివిడెండ్లను మోదీ సర్కారు కోరుతున్న విషయం తెలిసిందే. పాత పెద్ద నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వంటి నిర్ణయాలూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టగా, జీఎస్టీ పన్నుల తగ్గింపూ నెలసరి వసూళ్లను బక్కచిక్కేలా చేస్తున్నది.

# రోజుకు రూ.2,200 కోట్లు

దావోస్: దేశంలోని శ్రీమంతుల సంపద గతేడాదంతా రోజుకు రూ.2,200 కోట్ల చొప్పున పెరుగుతూపోయింది. దేశ జనాభాలో కేవలం ఒక్క శాతంగా ఉన్న అపర కుబేరుల ఆస్తులు నిరుడు దాదాపు 39 శాతం ఎగబాకితే.. సగానికున్న సామాన్యుల ఆదాయం మాత్రం 3 శాతమే వ ృద్ధి చెందిందని సోమవారం ఆక్స్‌ఫామ్ అధ్యయనం ఒకటి స్పష్టం చేసింది. భారత్‌లోని మొత్తం సంపదలో 77.4 శాతం 10 శాతం మంది దగ్గరే ఉందన్న ఆక్స్‌ఫామ్.. ఇందులో ఒక్క శాతం మంది వద్ద ఉన్నదే 51.5 శాతమని పేర్కొన్నది. జనాభాలో 60 శాతంగా ఉన్న దిగువస్థాయి ఆదాయ వర్గాల చేతుల్లోగల సంపద 5 శాతాని కంటే తక్కువేనని తాజా అధ్యయనంలో వెల్లడించింది. 4.8 శాతంగానే ఉందన్నది. అలాగే టాప్ 9 బిలియనీర్ల వద్దగల సంపద.. దేశంలోని 50 శాతం జనాభా వద్దనున్న సంపదకు సమానమని చెప్పింది. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సంపన్నులు, కార్పొరేట్ల పన్ను రేట్లు తగ్గుతుండటం శోచనీయమన్నది. ఇకపోతే జనాభాలో 10 శాతానికి సమానమైన 13.6 కోట్ల మంది నిరుపేదలు 2004దాకా అప్పుల్లోనే ఉండిపోయారని ఆక్స్‌ఫామ్ తెలియజేసింది. భారత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైద్య, ప్రజా ఆరోగ్య, పారిశుధ్య, నీటి సరఫరాల సంయుక్త వ్యయం రూ.2,08,166 కోట్లుగా ఉందని, దేశ అపర కుబేరుడైన ముకేశ్ అంబానీ సంపద రూ.2.8 లక్షల కోట్ల కంటే ఇది తక్కువేనని గుర్తుచేసింది. ఇక్కడ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సమావేశాలు జరుగుతుండగా, వాటి ప్రారంభానికి ముందు ఈ అధ్యయనాన్ని ఆక్స్‌ఫామ్ విడుదల చేసింది. ప్రజాస్వామ్యంలో సంపద తారతమ్యాలను ప్రతిబింబించిన ఈ అధ్యయనం.. ప్రపంచవ్యాప్తంగా పేద, ధనిక ప్రజానీకం మధ్య అంతకంతకూ పెరుగుతున్న అంతరాలను తేటతెల్లం చేసింది. మొత్తం జాతి సంపదలో కొంతమంది భారతీయులదే పెత్తనం కనిపిస్తున్నది. ఓవైపు సంపన్నుల ఆస్తులు అంతకంతకూ పెరుగుతూపోతుంటే.. మరోవైపు పూటగడువని స్థితిలో పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. పిల్లల కనీస వైద్య సదుపాయాలనూ అందుకోలేకపోతున్నారు. ఇది నిజంగా దురదృష్టకరం అని ఆక్స్‌ఫామ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విన్నీ బైనిమియా ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భారతీయ ప్రజాస్వామ్య, సామాజిక నిర్మాణం కుప్పకూలడం ఖాయమని ఆమె హెచ్చరించారు. ఈ అధ్యయనం కీలక సేవలపట్ల ప్రభుత్వాలు ఎటువంటి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయన్నదానికి అద్దం పట్టింది. ఆరోగ్యం, విద్య వంటి ప్రధానమైన ప్రజా సేవలకు తగినన్ని నిధులు దక్కడం లేదు. మరోవైపు కార్పొరేట్ సంస్థలు, సంపన్నులు పన్నులను నిజాయితీగా చెల్లించడం లేదు. సామాన్యులకే పన్ను వేధింపులుంటున్నాయి అని ఆక్స్‌ఫామ్ ఇండియా సీఈవో అమితాబ్ బెహర్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ క్రమంలోనే పేద, ధనిక వర్గాల మధ్య భారీగా పెరుగుతున్న అంతరాలను తగ్గించాలని సదస్సుకు హాజరైన వివిధ దేశాల సంపన్నులు, రాజకీయవేత్తలకు అంతర్జాతీయ హక్కుల ప్రతినిధిగా ఉన్న ఆక్స్‌ఫామ్ సూచించింది. భారత్‌లోని పేద కుటుంబాల్లో పిల్లలు ఆకలితో అనారోగ్యం బారినపడి కన్నుమూస్తున్నారన్న ఆక్స్‌ఫామ్.. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు మహిళలు, ఆడ శిశువులనే అధికంగా ప్రభావితం చేస్తున్నట్లు చెప్పడం గమనార్హం. 2018 నుంచి 2022 మధ్య భారత్‌లో సంపన్నుల సం ఖ్య మరింతగా పెరిగిపోనుందని ఆక్స్‌ఫామ్ ఈ సందర్భం గా అభిప్రాయపడింది. రోజుకు 70 మంది డాలర్ మిలియనీర్లు కొత్తగా పుట్టుకొస్తారని చెప్పింది. గతేడాది 18 మంది కొత్త బిలియనీర్లు భారత్‌లో ఆవిర్భవించారని తెలిపింది. దీంతో భారతీయ బిలియనీర్ల సంఖ్య 119కి పెరిగిందని వివరించింది. వీరందరి సంపద కూడా తొలిసారిగా రూ.28 లక్షల కోట్ల (400 బిలియన్ డాలర్లు) మా ర్కును దాటిందని స్పష్టం చేసింది. ఇకపోతే గ్లోబల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వ్యవస్థాపకుడైన జెఫ్ బెజోస్ సంపద 2018లో 112 బిలియన్ డాలర్లకు పెరిగింది.

115 మిలియన్ల ప్రజలున్న ఇథియోపియా హెల్త్ బడ్జెట్.. బెజోస్ ఒక్క శాతం సంపదకు సమానం కావడం వి శేషం. కాగా, క్రెడిట్ సూసీ వెల్త్ డేటాబుక్, వార్షిక ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాల ఆధారంగా తాజా అధ్యయనం జరిగినట్లు ఆక్స్‌ఫామ్ ఈ సందర్భంగా తెలియజేసింది.

# శాస్త్రీయ విజ్ఞానాన్ని మరింత విస్తరించాలి

హైదరాబాద్: సవాల్‌గా మారిన సైబర్ దాడులనుంచి ఉపశమనం పొందేందుకు శాస్త్రీయ విజ్ఞానాన్ని మరింత విస్తరించాలని ఆర్‌బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ ఆర్ గాంధీ అన్నారు. మంగళవారం ఇనిస్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీపై భద్రత, ప్రవర్తనా విశ్లేషణ మీద ఐదో ఐఈఈఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సాంకేతికతను అభివ ృద్ధి చేసేందుకు ప్రత్యేక పరిశోధనలు చేయాలని, ఇందుకు విశ్వవిద్యాలయాలు ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచించారు.

అందుకు సంబంధించి పరిశోధన, వాణిజ్య సంస్థలు నిధులను సమకూరుస్తున్నాయని చెప్పారు. బ్యాంకింగ్ రంగ సమస్యలపై చర్చించేందుకు అనేక వేదికలను ఏర్పాటు చేసిన ఐడీఆర్‌బీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఐఎస్‌బీఏ సదస్సులో విద్యావేత్తలు, సాంకేతిక సంస్థలు, బ్యాంకింగ్ వాటాదారులు, ఆర్థిక సంస్థలు మూడు రోజుల పాటు సాంకేతిక సమస్యలపై చర్చించడం శుభపరిణామమని గాంధీ పేర్కొన్నారు. రక్షణ అనేది బ్యాంకుల ప్రాథమిక లక్షణమన్నారు. బ్యాంకుల్లో భద్రత ఉంటుందని, అడిగిన వెంటనే ఇస్తారనే నమ్మకంతోనే ప్రజలు తమ డబ్బును ఇక్కడ దాచుకుంటున్నారని చెప్పారు. నేటికి ఆర్థిక సంస్థలు బ్యాంకులకు భద్రతను కల్పిస్తున్నాయని, వినియోగదారులతో




సంబంధాలను ఎక్కువకాలం కొనసాగించాలంటే.. టెక్నాలజీని పెంచడంతో పాటు సాంకేతిక, ఆర్థిక భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. డిజిటల్ లావాదేవీల సంఖ్య విపరీతంగా పెరిగిందని, ఈ నేపథ్యంలో డిజిటల్ భద్రతను పెంచి మోసగాళ్ల నుంచి రక్షణ కల్పించాలని వివరించారు. ప్రస్తుతం డిజిటల్ మోసగాళ్ల నుంచి ప్రమాదం పొంచి ఉందని, ఇది బ్యాంకుల ఆర్థిక భద్రతకు సవాల్‌గా మారిందని, డిజిటల్ బ్యాంకుల పట్ల ప్రజలకు విశ్వాసాన్ని పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# కివీస్ గడ్డపై తొలి వన్డే మనదే

**●రాణించిన భారత బౌలర్లు .. హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్న ధావన్**

**● 5 వన్డేల సిరీస్‌ను గెలుపుతో ఆరంభించిన భారత్**



నేపియర్ : ఆస్ట్రేలియా పర్యటనను దిగ్విజయంగా ముగించిన టీమిండియా న్యూజిలాండ్ గడ్డపై కూడా అదే ఊపును కొనసాగించింది. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన తొలి వన్డేలో కోహ్లీసేన అదరగొట్టింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించి డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 8 వికెట్ల తేడాతో ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. బౌలింగ్‌లో కుల్దీప్(4/39), మహ్మద్ షమీ(3/19)లు చెలరేగగా.. బ్యాటింగ్‌లో శిఖర్ ధావన్ (75 నాటౌట్:103 బంతుల్లో 6 ఫోర్లు), కెప్టెన్ విరాట్ కోహ్లి (45:59 బంతుల్లో 3 ఫోర్లు), అంబటి రాయుడు (13 నాటౌట్)లు రాణించారు. ఈ గెలుపుతో కోహ్లీసేన.. కివీస్ పర్యటనను ఘనంగా ఆరంభించింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టును భారత బౌలర్లు దెబ్బతీశారు. కెప్టెన్ విలియమ్సన్ (64) మినహా మిగితా బ్యాట్స్‌మెన్ దారుణంగా విఫలమవ్వడంతో కివీస్ 38 ఓవర్లలో 157 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో కుల్దీప్ నాలుగు, షమీ మూడు వికెట్లు తీయగా.. చహల్ రెండు, జాదవ్ ఒక వికెట్ తీశారు.

ఇక 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు శిఖర్ ధావన్, రోహిత్ శర్మలు మంచి ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం నమోదైన అనంతరం రోహిత్(11) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లితో ధావన్ దాటిగా ఆడాడు. అయితే తీవ్ర ఎండ కారణంగా మ్యాచ్‌కు స్వల్ప అంతరాయం కలిగింది. దీంతో అంపైర్లు భారత లక్ష్యాన్ని 49 ఓవర్లలో 156 పరుగులకు కుదించారు. మ్యాచ్ పునఃప్రారంభం అనంతరం ధావన్ తనదైన రీతిలో చెలరేగాడు. ఈ క్రమంలో 69 బంతుల్లో కెరీర్‌లో 26వ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు కోహ్లి కూడా హాఫ్ సెంచరీకి చేరువగా వచ్చి ఫోర్గసన్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దీంతో మూడో వికెట్‌కు నమోదైన 91 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత క్రీజులోకి వచ్చిన హైదరాబాద్ స్టార్ బ్యాట్స్‌మెన్ అంబటి రాయుడితో ధావన్ మిగతా పనిని పూర్తి చేశాడు. దీంతో భారత్ 85 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.

# రాష్ట్రంలో విద్యకు పెద్దపీట

- విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయల వెచ్చింపు
- వాంబేకాలనీ పాఠశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణం
- మంత్రి గంటా శంకుస్థాపన



మధురవాడః రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చుచేస్తోందని విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు ,మహా విశాఖ 5వ వార్డు వాంబే కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 76 లక్షలతో అదనపు తరగతి గదులు మరియు ప్రహరీ నిర్మాణం ,పాఠశాల ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసారు. నాట్కో ట్రస్ట్ సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు ,ఈ పాఠశాలను దత్తత తీసుకొని పేద విద్యార్థుల చదువు , పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న నాట్కో ట్రస్ట్ ను అభినందించారు,

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జి విజయబాబు , నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు , లింగేశ్వర్ రెడ్డి , టీడీపీ నాయకులూ పిళ్ల నరసింగరావు, మోళ్ల లక్ష్మణ, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





గ్రేటర్ విశాఖ 31వ వార్డు రైల్వే న్యూకాలనీలో బుధవారం ఎన్టీఆర్ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారకరా మారావు కాంస్య విగ్ర హాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కళావెంక టరావు, చినరాజప్ప, అయ్యన్నపాత్రుడు,

అవంతి శ్రీనివాస్, వాసుపల్లి గణేష్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, వంగలపూడి అనిత, పప్పల చలపతిరావు, గిడ్డి ఈశ్వరి, బండారు సత్యనారాయణ మూర్తి, డొక్కా మాణిక్య వరప్రసాద్, చోడే వెంకట పట్టాభిరామ్, బుద్ధా నాగజగదీశ్వరరావు, మత్సరాస మణికుమారి, ఎం. వెంకటరావు, ఆళ్ల శ్రీనివాసరావు, 31వ వార్డు మాజీ కార్పొరేటర్ గోగినేని సాంబశివరావు, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు హత్య రాజకీయాలు అలవాటే



విశాఖపట్నం: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు హత్య రాజకీయాలు అలవాటేనని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనలో చంద్రబాబుపై అనుమానాలు బలపడుతున్నాయని ఆయన అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నంపై థర్డ్ పార్టీతో విచారణ జరిపించాలని తాము కోరితే.. చంద్రబాబు సిట్ వేసి కేసును నీరుగార్చే యత్నం చేశారని మండిపడ్డారు. ఎన్‌ఐఏ విచారణకు సిట్ సహకరించడం లేదని తెలిపారు. ఈ కేసులో కుట్రకోణంపై విచారణ జరపాలని ఎన్‌ఐఏ చార్జ్‌షీట్ దాఖలు చేస్తే.. కేసు హైకోర్టు పరిధిలో ఉందని చెప్పి సిట్ అధికారులు వివరాలు ఇచ్చేందుకు నిరాకరించారని చెప్పారు. ఎన్‌ఐఏ విచారణను చంద్రబాబు పదేపదే అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నంతో టీడీపీ నేతలకు సంబంధం లేకుంటే.. ఎన్‌ఐఏ విచారణను అడుగడుగునా ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడిపై హత్యాయత్నం జరిగితే దాన్ని తప్పుదోవ పట్టిస్తారా అని ప్రశ్నించారు. నీచపు ఆలోచనలతోనే చంద్రబాబు సర్కార్ ముందుకెళ్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ఎన్‌ఐఏ విచారణకు ప్రభుత్వం సహకరించాలని కోరారు.

## అప్పన్న ఆశీస్సులు, సీఎం సహకారంతో
# జిల్లాను ఎంతో అభివృద్ధి చేశాం





సింహాచలం :సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు కె ప్రవీణ్ కుమార్ కుటుంబ సమేతంగా బుదవారం దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ, కప్పస్థంబ ఆలింగనం, అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు జరిపారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.

ఈ సందర్బంగా మీడియాతో మాట్లడుతూ అప్పన్న ఆశీస్సులు, సీఎం చంద్రబాబు మరియు విశాఖ ప్రజల సహకారంతో విశాఖ కలెక్టరుగా 6 సం. 6 నెలలు విజయవంతముగా విధులు నిర్వర్తించి విశాఖ జిల్లాను ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. చేయవలసినది ఇంకా ఎంతో ఉందని అందరి సహకారంతో విశాఖలో ఎన్నో అంతర్జాతీయ జాతీయ కార్యక్రమములు నిర్వహించామని అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ఎంతో కృషిచేశామని తెలిపారు. సింహా చలం భూసమస్య కోర్టులో ఉంది కనుక దేముడు భూమి కనుక కోర్టు ఆదేశాలు అనుగు ణంగా భూ సమస్య పరిష్కరించవలసి వుంటుందని ఆయన తెలిపారు.

## ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి..
# గిరిజనులకిష్టం ఈత రొయ్యలు



అరకులోయ మన్యం ప్రాంతంలో గల అడవుల్లో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో ఈత రొయ్యలు అధికంగా దొరుకుతాయి. వీటిని ప్రతీ గిరిజనుడూ అడవికి వెళ్లి ఈత గడ్డి మొక్కల దగ్గర నుండి త్రవ్వుకొని వచ్చి వండుకొని తింటారు. ఈ ఈత రొయ్యలు తినడానికి చాల రుచిగా ఉంటాయి. దీనిని గిరిజనులు సంక్రాంతి నుండి వచ్చే వేసవి కాలం పండగలకు ప్రధాన ఆహార కూరగా వండుకుని తినటం మన్యం గిరిజనుల ఆచారం.

# వరుణ్ మారుతిలో అతిపెద్ద వేగన్-ఆర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : మారుతి అధీకృత డీలర్ వరుణ్ మారుతి, మురళీనగర్ షోరూంలో మూడవ జనరేషన్ సరికొత్త వేగన్-ఆర్‌ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఐఓసిఎల్, డిజిఎం (రిటైల్ సేల్స్) జైబీర్ మిశ్రా చేతుల మీదుగా సరికొత్త వేగన్-ఆర్ కారును ఆవిష్కరించారు. సరికొత్త వేగన్-ఆర్‌ను మరింత శక్తివంతంగా, మరింత విశాలంగా, మరింత స్మార్ట్‌గా రూపొందించారు. 1 లీటర్ ఇంజన్ మరియు 1.2 లీ ఇంజన్ వేరియంట్లలో ఇది లభిస్తుంది. రెండు ఇంజన్‌లకు కూడా 5 స్పీడ్ గేర్ బాక్స్‌లు ఉంటాయి. కొన్ని వేరియంట్లకు ఎజిఎస్ ఆటోమేటిక్ గేర్ బాక్స్ కూడా ఉంటుంది.

డ్రైవర్ వైపు ఎయిర్ బ్యాగ్, ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్‌తో పాటు ఏంటీలాక్ బార్కింగ్ సిస్టమ్, ప్రత్యేకమైన పార్కింగ్ సెన్సార్లు దీని ప్రత్యేకతలు. కొత్త వేగన్-ఆర్ 6 రంగుల్లో లభిస్తుంది. ఎక్స్ షోరూం ధర రూ. 4,29,000లు నుండి ప్రారంభం. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి ఇండియా లి. ఏరియా మేనేజర్ రాహుల్ సోలంకి, టెరిటరీ సేల్స్ మేనేజర్ వేదాంత్ దీక్షిత్, జనరల్ మేనేజర్ సేల్స్ అబ్బాస్ ఖాన్, జనరల్ మేనేజర్ అడ్మిన్ ప్రసాద్ రాజు, ఎజిఎం సేల్స్ సాయికుమార్, బ్రాంచ్ మేనేజర్ వెంకట్, కస్టమర్లు మరియు వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జయహో బీసీ సదస్సును
# విజయవంతం చేయండి



విశాఖపట్నం : జయహెూ బీసీ సదస్సు విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ తీర్మానం చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ కార్యాలయం అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో నిర్వహించే జయహెూ బీసీ సదస్సును విజయవంతం చేయడానికి జిల్లాలో నియోజకవర్గాల వారీగా వెనుకబడిన వర్గాల నాయకులను, ప్రతినిధులను సమన్వయపరుచుకుని సమావేశాలు నిర్వహించి జయహెూ బీసీ సదస్సును విజయవంతం చేయాలని, అమరావతిలో నిర్వహించే ధర్మపోరాట దీక్షను విజయవంతం చేయడానికి నియోజకవర్గాలలో పార్టీ శ్రేణులను సమీకరించి విజయవంతం చేయాలని ఆయన పిలునిచ్చారు. ఈ సమావేశంలో రూరల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, పార్లమెంటు సభ్యుడు అవంతి శ్రీనివాస్, బండారు సత్యనారాయణ మూర్తి, కొత్తపల్లి సుబ్బారాయుడు, డొక్కా మాణిక్య వరప్రసాద్, పప్పల చలపతిరావు, పిజిటఆర్ నాయుడు (గణబాబు) వెలగపూడి రామకృష్ణ బాబు, వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, అర్బన్, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చోడే వెంకట పట్టాభిరామ్, బుద్ధా నాగజగదీశ్వరరావు, కాకి గోవింద రెడ్డి, మత్సరాస మణికుమారి, గంటెల సుమన, గండి బాబ్జి, కార్యదర్శి ఎండి నజీర్, రాజమండ్రి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com